

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 133



గురువారం 13-8-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

వియత్నాం యుద్ధచర్యలు విస్తరిస్తే చైనా జోక్యం: చెన్ యి హెచ్చరిక

ఆగ్నేయాసియా స్థితి తమ దేశభద్రతకు ముప్పు తెచ్చి పెడుతున్నదని ఆరోపణ

హాంకాంగ్, ఆగస్టు 12 :

"వియత్నాంలోను, ఇండో చైనాలోను దురాక్రమణ పూరితమైన యుద్ధాన్ని అమెరికా విస్తరించే పక్షంలో చైనా చేతులు ముడుచుకు కూర్చోదు" అని చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ హెచ్చరించారు.

పాకిస్తాన్ జర్నలిస్టుతో గోష్ఠి జరుపుతూ ఆగ్నేయ ఆసియాలో పరిస్థితి చాలా ఉద్రేకకరంగా వున్నదని, అమెరికా అక్కడ ఈ పరిస్థితిని తెచ్చిపెట్టిందనిగూడా మార్షల్ చెన్ యీ అన్నారు.

ఇండోచైనాలో నేమి, ఆగ్నేయ ఆసియాలో నేమి ఏర్పడిన పరిస్థితితో చైనా భద్రతకు సంబంధం వుంది. అందువల్ల ఈ పరిస్థితి పై చైనా ఆందోళన చెందడం సహజం" అన్నారు.

చైనా—అమెరికాల మధ్య సంబంధాలు ఎట్లా బాగుపడగలవు? అని అడ్డించగా, అమెరికాతో ముఖాముఖి మంతనాలలో తమతో వారికి, వారితో తమకువున్న తగాదాను శాంతియుతంగా మంతనాలద్వారా పరిష్కరించడానికి చైనా సిద్ధంగా వున్నదని మార్షల్ చెన్ యీ అన్నారు.

ఇంకా ఇట్లా అన్నారు: తైవాన్‌నుంచి అమెరికా వైదొలగి, చైనాపట్ల విరోధ భావాన్ని వెరపడం మానినప్పుడే ఈ ఉభయ దేశాలమధ్యను సంబంధాలు తిరిగి మామూలు స్థితికి వస్తాయి."

ఇండోచైనాను ప్రశ్న తటస్థీకరించడాన్ని గూర్చిన మానవులకు గురించి అడగ్గా, "అది అర్థవంతమైన మానవమే"నని శ్రీచెన్ యీ సమాధానం చెప్పారు.

చైనా-రష్యా తగాదాను గురించిన ప్రశ్నలకు సమాధానంగా సిద్ధాంత విషయాలలో పెద్ద తగాదావున్నా, చైనామాత్రం రష్యాతో చేసుకున్న స్నేహసమాధానాన్ని, పరస్పర సహకార సమాధానాన్ని పాటిస్తూనే వున్నదని ఆయన సమాధానం చెప్పారు.

రష్యామీద ఎవరన్నా దాడిచేస్తే, చైనా విధిగా రష్యాకు అండగా నిలబడుతుంది" అన్నారు.



జెరాస్‌వద్ద టర్కిష్ విమానాల దాడికి గురియై తగులబడిపోయిన గ్రీక్ టార్పెడో బోటు. ఇది సైప్రస్ ప్రభుత్వానిది. ఈదాడిలో ఐదుగురు చోదకులు చనిపోయారు. —యు. పి. ఐ.]

గోదావరి వరద

రాజమండ్రివద్ద గట్లుకోత

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 12: గోదావరికి రెండురోజులుగా వరదలు వచ్చాయి. ఆర్యాపురం ఘాట్‌రాలు మెట్లక్రింద, మార్కండేయ ఆలయంఉగ్గర వరదనీళ్లు భూమిని కోసివేస్తున్నాయి.

నిన్న ధవళేశ్వరం వద్ద ఆనకట్టపై నీటి మట్టము 9 అడుగులు చేరుకోగానే శ్రీ కిషన్‌రావ్ (రివర్ కన్సర్వేటర్) వరదల నివారణ కృషికి సంబంధించిన అధికారులు కొందరికి మొదటిహెచ్చరిక హెచ్చరికను జారీచేశారు.

నేటిఉదయం ధవళేశ్వరము వద్ద ఆనకట్టపై గోదావరి నీటిమట్టము 9.9 అడుగులు: కాల్వేబ్రిడ్జి క్రింద 56 అడుగులు. వరద నీళ్లలో కొట్టుకొని వచ్చే కలపను మంచి ఈతగాళ్లు వెళ్లి గట్టుకు తెచ్చుకుంటున్నారు.

ఫార్మోజానుంచి నిష్క్రమిస్తేనే అమెరికాతో సక్రమమైన సంబంధాలు సాధ్యమని ప్రకటన

విజ్ఞానశాస్త్రవినియోగంద్వారా ఆర్థిక స్వాతంత్ర్యంపొందే కృషి

ఆసియా-ఆఫ్రికారాజ్యాలకు చాగ్లా హితవు :

న్యూఢిల్లీలో శాస్త్రవేత్తల సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : రాజకీయ స్వాతంత్ర్యం సంపాదించుకున్న ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు, వలస రాజ్యాల పైన సంపన్నవంతమైన రాజ్యాలపైన ఆర్థికంగా ఆధారపడవలసిన అగత్యాన్ని పోగొట్టుకునేందుకు విజ్ఞానశాస్త్రాన్ని. సాంకేతిక విద్యను వినియోగించుకొనటం నేర్చుకోవాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు ఇక్కడ చెప్పారు.

ఈ రాజ్యాలు ఎగుమతి చేసే ముడి సరుకుల ధరలు నిరంతరం పడిపోతున్నందువల్ల, ఇవి దిగుమతి చేసుకుని పారిశ్రామిక సరుకుల ధరలు పెరుగుతున్నందువల్ల, అభివృద్ధి చెందిన దేశాలు వీటికి ఇస్తున్న ఆర్థిక సహాయం ఎందుకూ కొరగాకుండా పోతున్నదని ఆయన అన్నారు. "మం విధంగా చెప్పాలంటే మన విద్రతుడు ఒక చేతితో ఇచ్చినట్లే ఇచ్చి, మరొక చేతిలో పట్టుకు పోతున్నారు. అందువల్ల పరిస్థితి నిస్సహాయ కలిగించేదిగా ఉంది." అని ఆయన వివరించారు.

ఆసియా—ఆఫ్రికా రాజ్యాలనుంచి వచ్చిన విజ్ఞాన శాస్త్రవేత్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చాగ్లా ఈ వ్యాఖ్యలుచేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు విజ్ఞాన శాస్త్రం సాంకేతిక విద్య నిర్వహించదగు పాత్రను గూర్చి 1965 డిసెంబరు మాసంలో న్యూఢిల్లీలో ఒక గోష్ఠిని ఏర్పాటుచేసేందుకు ఆసియాన్ సన్నాహాల సంఘాన్ని నిలుపుటానికే నిమిత్తం ఈ సమావేశం ఏర్పాటైంది.

ఆసియా—ఆఫ్రికా రాజ్యాలు, లేమితో బాధపడుతున్న సమాజాన్ని, సంపన్నవంతమైన సమాజంగా సరివర్తనం చెందించడాన్ని ప్రయత్నించటంతో పాటు, దేశీయ సరుకులను సాధనసంపత్తినివినియోగించుకునేందుకు ప్రయత్నించాలని, సాంకేతికవిద్యను బాగా వంటపట్టించుకుని తమ ఎగుమతులను అభివృద్ధి పరచుకోవాలని కూడా శ్రీ చాగ్లా సూచించారు. "ఇది జరిగితే, మన దేశాలు, సంపన్నవంతమైన దేశాల దాన ధర్మాలపైనా ఆధారపడవలసిన అవసరంగాని, ఇతరదేశాలలో మన అర్థిక లాభదేశాల తాలూకు సరుకులను పరిష్కరించడం పిందిగా వారిని యాచించ వలసిన అగత్యంగాని ఉండదు." అని ఆయన స్పష్టం చేశారు.

సాంకేతిక విద్యా రంగంలో వచ్చిన విస్తరణ ప్రయోజనాన్ని ఆసియా—ఆఫ్రికా రాజ్యాలు పూర్తిగా పొందాలని శ్రీ చాగ్లా ఉద్ఘాటించారు. "దానిని మనం వ్యర్థంగా పోనివ్వరాదు." పారిశ్రామిక విస్తరణ వచ్చిన ప్రయోజనం ఈ దేశాలు వలస రాజ్యాల అధిపత్యం క్రింద ఉన్నందువల్ల దానివల్ల కన్నా ప్రయోజనాలను పొందలేక పోయాయి. ప్రపంచం పిత్రపలంలో ఇంకా కొన్ని "అనున్నతమైన ప్రదేశాలు" కనిపిస్తున్నప్పటికీ వలసత్వం కాలం అంతరించిందని చెప్పవచ్చు. ఆర్థిక బలం ఉంటే తప్ప రాజకీయ స్వాతంత్ర్యం సార్థకం కాదు. జీవన ప్రమాణాలను పెంచేందుకు కృత నిశ్చయంతో కృషి చేయకపోతే, ప్రజాస్వామ్యం వయోజన వోటింగు హక్కు, తదితర హంగులు నిరర్థకం అవుతాయి.

గతంనుంచి సంక్రమించిన మూడ నమ్మకాలను, సంకోచాలనువదిలించుకుని, హేతుబద్ధమైన వైఖరిని అలవరచుకునేందుకు కూడా అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు విజ్ఞాన శాస్త్రాన్ని వృద్ధి పరచుకోవాలని విద్యామంత్రి అన్నారు. విద్యా సంస్థలలో విజ్ఞానశాస్త్రాన్ని చిన్న తరగతులనుంచి బోధించవలసిన అవశ్యకత కలదని ఈ సందర్భంలో ఆయన నొక్కి చెప్పారు.

శ్రీ చాగ్లా ఈనాడు కొన సాగుతున్న ఆయుధాల పోటీని ప్రస్తావించి అగ్ర రాజ్యాలు రక్షణ సామగ్రులకోసం పెడుతున్న ఖర్చులో 1 శాతంలోనైనా, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో చేస్తే దూరత్వ ప్రపంచ స్వరూపమే మారిపోతుందని, ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది ఈ ప్రాంతాలలో కనిన నదుపాయాలలో బ్రతుకుతున్నారనే అన్నారు. ఈ పరిస్థితులలో నిరాయుధీకరణ ప్రాముఖ్యాన్ని తమ ప్రభుత్వాలకు సవ్యచెప్పవలసిన నైతిక-బాధ్యత విజ్ఞానశాస్త్రవేత్తలకు కలదని కూడా ఆయన తెల్పారు.

ఆసియా—ఆఫ్రికా రాజ్యాల శాస్త్రవేత్తల మధ్య ఇతోధికమైన సహకారం ఏర్పరచేందుకు కృషి చేయాలన్న సూచన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ "మనం మన సమైక్యతను ఇతరులను దెబ్బకొడ్డడానికి వినియోగించుకో దలచలేదు. అని ఆయన అన్నారు. అంతర్జాతీయ ప్రాతిపదికపై సహకారం అవసరమన్న సూచనను తాము నిర్లక్ష్యం చేయటం లేదని చెబుతూ పేదరాజ్యాలు తమ ప్రగతికి అంతరాయంగా ఉన్నదేమిటో పరిశీలించి, వాటిని తొలగించుకోవాలని సూచించారు.

కష్టమ్ము పన్నులు ఎగవేత

అమెరికా సాంకేతికుని అరెస్టు

వారణాసి, ఆగస్టు 11 : ఇక్కడకు సమీపంలోవున్న డీసల్ ఇంజన్ల కర్మాగారంలో నని చేస్తున్న అమెరికన్ సాంకేతికుణ్ణి, కొన్నిరకాల సరుకులమీద కస్టమ్సు సుంకం కట్టకుండా ఎగవేసిన ఆరోపణపై అరెస్టుచేశారు,

అయితే ఆ అభియోగం 50 వేల రూపాయల బెయిలుమీద విడిచిపెట్టారు.

ఆహార, ధరల పరిస్థితికి ప్రభుత్వవిధానాలు కారణం

జనసంఘ్ సర్వసంఘం ఆరోపణ

గ్వాలియర్, ఆగస్టు 12: భారతీయ జనసంఘ్ సర్వసంఘం నిన్న ఇక్కడ 'భగ్గు'మంటున్న ఆహార, ధరల పరిస్థితినిగూర్చి అంతు తేలని చర్చ జరిపింది. సంఘం యొక్క అయిదు రోజుల సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైంది.

ఆహార, ధరల పరిస్థితిపై రచించిన ముసాయిదా తీర్మానం సమస్యలకు ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యవసాయం పెట్టడం, మండలాల రద్దు, సరుకధరల అంగళ్ళను తెరవటం వంటి విషయాలు అంశాల పరిష్కారాన్ని మరొకటిగా సూచించింది. ప్రభుత్వం కొందుమేకు వ్యాపారిగా పనిచేయాలని, బజారులో ఆహారధాన్యాల ప్రభుత్వ నిల్వలు అంతంతగాన్న రూపొందించాలని సూచించబడింది.

సమావేశం పాక్—భారత్ సంబంధాలు, కాశ్మీరు సమస్య మున్నగు విషయాలను, అంతర్జాతీయ పరిస్థితి. దేశపరిస్థితులను గూర్చి చర్చిస్తుంది. ఇంతవరకు అనుసరించిన విధానాలను నిర్ణయాలు ప్రత్యేకంగా పరిశీలిస్తారు. ఇతర ప్రతిపక్షాలవలె జనసంఘ్ శ్రేణిని కూడా పరిశీలిస్తారు. మొన్నటి రాష్ట్రపతి ఎన్నికలలో ఇరు "జాతీయ" ప్రతిపక్షాలలో సహకరించాలని కార్యవర్గం అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

ఆహారధాన్యాల్లో ప్రభుత్వ వ్యాపారం

ఆలోచించి దిగవలసిన వ్యవహారమని శ్రీ తిమ్మారెడ్డి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైద్రాబాద్, ఆగస్టు 12: ఆహారధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారంలాంటి నమస్యలలో అత్యంత జాగ్రత్త అవసరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు ఇక్కడ చెప్పారు. ఇల్లాంటి సమస్య విషయంలో ఇసుకపైన నడుస్తున్నంత జాగ్రత్తగావుండాలని ఆయన అన్నారు.

ఇవాళ ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో దేశంలోని ప్రస్తుత ఆహార పరిస్థితి గూర్చి తమ భావాలను వెల్లడిస్తూ శ్రీ తిమ్మారెడ్డి ఇలా చెప్పారు: "ఆహారధాన్యాల్లో ప్రభుత్వ వ్యాపారము మార్గాంతరము లేనప్పుడు జరుగవలసినదని. అది సర్జరీ లాంటిది. ప్రభుత్వ వ్యాపారమునకు దిగే ముందు ఆలోచించవలసిన విషయాలు అనేకము వున్నాయి.

వ్యవసాయ వుత్పత్తిని అధికము చేయడమే ప్రస్తుతపు ఆహార సమస్యకు పరిష్కారమార్గము. ఈ సందర్భమున ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలు పూర్తిగావున్నాయి నీటివనర్లుపుష్కలంగా వున్నాయి. వానిని వినియోగములోకి తీసుకొని రావచ్చును. ఇందుకు అవసరమైన ధనాన్ని రాష్ట్రానికి కేంద్రం సమకూర్చవలసివుంది. గొట్టపుబావులు, లిఫ్ట్ ఇరిగేషన్, బోరింగ్ బావులకు ముఖ్యంగా ధనము సమకూర్చాలి. ఇరిగేషన్ నిమిత్తము పిల్లకు పాయంట్లు గూర్చికూడా శ్రద్ధచూపాలి.

వ్యవసాయపనులకు వాడే ఆయిల్ ఇంజనులకు ట్రాక్టర్లకు వాడే నూనె ధరను భారత ప్రభుత్వమువారు తగ్గించాలి. ఇదే విధంగా ఆహారధాన్యాలకు పన్నులను, రవాణాఛార్జీలను బాగా తగ్గించాలి. ఆహారపరిస్థితిని ఎదుర్కొనుటకు ఈ పనులు అవసరమని నా అభిప్రాయం"

భారతప్రభుత్వం దుకాణాలు, రాష్ట్రప్రభుత్వం దుకాణాలు, మామూలు దుకాణాలలో ధరల్లో తేడావుండటం వల్ల వాడకము దార్లకు ఇబ్బందిగా వుండుటయేగాక చౌకగా వున్నచోటకు ఎగబడటం తటస్థించు చున్నదనీ, వాడకము దార్లకు బియ్యం సరఫరాచేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సమన్వయంవుండాలని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

యుద్ధతంత్రములో వ్యవసాయోత్పత్తిని అధికం చేయుటకు పూనుకొనకపోతే ధరలను తగ్గించాలని ఆరచి లాభము లేదని ఆయన అన్నారు. ఆహారమును ప్రదర్శక్షాలు రాజకీయాలకు ఉపయోగిస్తున్నందుకు శ్రీ తిమ్మారెడ్డి నిరసించారు.

ఆహారోత్పత్తిని అధిముచేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తీసుకున్న చర్యలను ఏ ప్రభుత్వము తీసుకోని వుండదనిచెప్పి శ్రీ తిమ్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును అభినందించారు, 16 వ లేదీన విజయవాడ వెళ్లవ స్సిదు వుత్పత్తిదార్లు, మిల్లర్లు, వర్తకులు, వాడకందార్లను కలుసుకుంటామనీ ఆ తర్వాత తమ అభిప్రాయాలు సూచనలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నివేదికను అందజేస్తామని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తెలియజేశారు.

మాస్కోలో దినేశ్ సింగ్

మాస్కో, ఆగస్టు 11 : రష్యాలో పదిరోజుల పర్యటన కార్యక్రమంతో ఇచ్చటకు వచ్చిన భారత విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ రష్యా విదేశాంగమంత్రి గ్రోమికోతో ఒక గంటపాటు చర్చలు సాగించారు. శ్రీ సింగ్ రష్యాలో ఇతర ప్రాంతాల నుంచివచ్చిన అనంతరం ఇంకోసారి శ్రీ గ్రోమికోను కలుసుకుంటారు. అప్పుడు శ్రీ గ్రోమికో శ్రీ సింగ్‌కు విందు చేస్తారు.

భారతదేశం శ్రీ నెహ్రూ విధానాలనే అనుసరిస్తున్నందువల్ల రష్యా ఈ విధంగా ఒక ఉపమంత్రినికూడా గౌరవిస్తున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

నిన్న శ్రీ సింగ్ రష్యా ఉప విదేశాంగ మంత్రి శ్రీ యాకోవ్ మలిక్‌ను కలుసుకుని అఫ్ఘానిస్థాన్ సమస్యలపై మంతనాలు సాగించారు.

ఆ తర్వాత భారత రాయబారి శ్రీ కౌల్ ఏర్పాటుచేసిన విందుకు రష్యా ఉప విదేశాంగ మంత్రులు శ్రీ యాకోవ్, శ్రీ ఎవ్. లాపిన్‌లు వచ్చారు. ఈ విందులో రష్యా-భారత దేశాల మధ్య స్నేహసంబంధాలను గురించి ప్రసంగాలు జరిగాయి. వరోసా, ఆఫ్రికా, ఆసియా ఖండాలకు రష్యా ఒక మంత్రినిరాయబారి రాయబారి శ్రీ కౌల్ అన్నారు.

నిన్న శ్రీ దినేశ్‌సింగ్ ప్రావ్దా సంపాదకుడు శ్రీ సత్యకోవ్‌నుగూడా కలుసుకున్నారు.

రష్యా శ్రీ సింగ్‌కు మామూలు రాజ్యమర్యాదలుమించి సత్కారం జరుపబడుతోంది.

రక్షణ ఉత్పత్తి వ్యయంలోకోత

చవన్‌కు శాస్త్రి లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 :— రక్షణ ఉత్పత్తి పై చేస్తున్న ఖర్చును తగ్గించవలసిన అవసరాన్ని గురించి ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, రక్షణ శాఖకు సూచించినట్లు తెలియవచ్చింది.

ఏటినుబట్టి ఖర్చు తగ్గించి పొదుపు చేసేటట్లు రక్షణ కార్యక్రమాన్ని "కొత్తగా మదింపు" చేయవలసినదిగా రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌కు వ్రాసిన లేఖలో శ్రీ శాస్త్రి పేర్కొన్నారని భావించబడుతున్నది. అయితే అట్లా సమీక్షించేటప్పుడు దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకుమాత్రం దృష్టిలో పెట్టుకొనవలసి ఉంటుందని ఆయన కోరారు.

ఆయుధ కర్మాగారాలు, విలస తేలేటట్లు ఆయుధాలు ఉత్పత్తి చేయగల స్థాయిలకు చేసుకున్నాయనీ, వాటిని యిప్పుడు సులువుగా సర్వాహంచగచ్చునని సూచిస్తూ అర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రధాన మంత్రికి యింతకుముందు ఒక లేఖ వ్రాసినట్లు తెలిసింది.

సైప్రస్‌పై విమాన విహారనిషేధం

భద్రతామండలి నిర్ణయం

మకారియోస్‌కు నాసర్ హామీ

సమితికార్యాలయం, ఆగస్టు 12 :

సైప్రస్ సార్వభౌమాధికారానికి భంగంకలిగేవిధంగా విమానాలేవీ ఆ దీవిపై ఎగురరాదని భద్రతామండలి రాత్రి నిర్ణయించింది.

ఇటీవల సంఘర్షణలు జరిగిన ప్రదేశాలలో సమితి సేనలను అధికంచేసి, ప్రజలకు రక్షణ కలిగించవలెనని అక్కడి సమితి సేనాని జనరల్ కె. ఎస్. తిమ్మయ్యను మండలి కోరింది.

టర్కీ విమానాలు మళ్లీ నిన్న సైప్రస్‌పైకి వచ్చినవనీ, అది యుద్ధవిరమణకు విరుద్ధమనీ, కనుక ఈ విషయాన్ని వెంటనే చర్చించవలెననీ సైప్రస్ ప్రతినిధి జెనాన్ రోస్సిడెస్ కోరినందున మండలి రాత్రి మూడు గంటలకు అత్యవసరంగా సమావేశమైంది. మూడుగంటల పైచిలుకు సేపు చర్చ జరిగినతర్వాత విరామ సమయంలో వివిధదేశాల ప్రతినిధుల మధ్య ఇష్టాగోష్ఠి చర్చల ఫలితంగా పై నిర్ణయాలు జరిగాయి.

ఇది ఇట్లావుండగా, సైప్రస్ స్వాతంత్ర్యాన్ని, ఆప్రదేశ సమైక్యతనూ కాపాడేందుకు తమవల్లనైన సహాయమంతా చేయటానికి సిద్ధంగావున్నట్లు సమైక్య అరబ్బు రిపబ్లిక్కు అధ్యక్షుడు నాసర్ సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్‌కు పంపిన ఒక సందేశంలో తెలియజేశారు.

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌వద్దనుంచి కూడా మకారియోస్‌కు ఒక సందేశం వచ్చింది. అందులో ఏముందో ఇంకా తెలియలేదు.

టర్కీ దురాక్రమణను ఎదుర్కొనేందుకు సైన్యసహాయం చేయవలసిందిగా సోవియట్ యూనియన్‌నూ, ఇతర సహాయంకోసం ఇతర దేశాలనూ అధ్యక్షుడు మకారియోస్ అర్థించి వున్న సంగతి తెలిసిందే.

ఇతర దేశాల సహాయం అర్థించినట్లూ, అది రాగలదని అనుకోవటానికి ఆస్కారం వున్నట్లూ అధ్యక్షుడు మకారియోస్ రాత్రే రేడియోద్వారా సైప్రస్ ప్రజలకు తెలియజేశారు.

గ్రీకుసైన్యపట్లు అత్యంత విగ్రహంతో వ్యవహరించాలని ఆయన కోరారు. భద్రతా మండలి తీర్మానాన్ని సైప్రస్ ప్రభుత్వం తు. చ. తప్పకుండా పాటిస్తుంది. దేశంలో శాంతియుతపరిస్థితులు నెలకొనటానికి శాయశక్తులా కృషిచేస్తుంది. ఇందుకు ప్రజల సహకారం కోరుతున్నాను. అని మకారియోస్ అన్నారు.

టర్కీ మనల్ని వొంచగలనని అనుకుంటూ ఘంటే చాలా పొరపడుతోందన్న మాటను గ్రీకులు ప్రాణాలైనా అర్పించుతారుగాని, పాదాక్రాంతులు కారు. గ్రీకులు కడవరకూ పోరాడటానికి సంకల్పించుకున్నారు. అవసరమైతే ఇరుగు సహాయంతో పోరాటం సాగిస్తారు. అని మకారియోస్ అన్నారు.

గ్రీసుతో మనస్పర్థ

అధ్యక్షుడు మకారియోస్‌కూ గ్రీసు ప్రభుత్వానికీ మనస్పర్థలు కలిగినట్లు కనబడుతోంది. మకారియోస్ నిన్న తమదేశాంగమంత్రి సైప్రస్‌కై ప్రియోనీని ఒకఉత్తరం ఇచ్చి గ్రీసు ప్రధాని పపాంద్రియో వద్దకు పంపారు. ఈ ఉత్తరాలు టర్కీ దాడుల సందర్భంలో తగునహాయంచేయనందుకు గ్రీసుపైన మకారియోస్ ఆగ్రహం వెల్లడించినట్లు తెలిసింది.

ఇది అందివచ్చాక గ్రీసుప్రభుత్వం ఒక ప్రకటనద్వారా తాము 'రక్షణమే ఎందుకు తగువర్య తీసుకోలేదో' వెల్లడించింది. టర్కిష్ సైప్రస్‌లోపై సైనికచర్య ప్రారంభించేముందు మకారియోస్ గ్రీసు ప్రభుత్వ సమ్మతిని పొందలేదని, ఆరీత్యా ఆయన లోగడ చేసుకొన్న ఒక ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆప్రకటనలో పేర్కొన్నది.

ప్రోత్సాహకరమైన ధోరణి

సైప్రస్ సమస్య శాంతియుత పరిష్కారానికి జెనీవాలో జరుగుతున్న సంప్రతింపులగురించి ప్రోత్సాహకరమైన సమాచారం అందిందనీ, యుద్ధవిరమణ కట్టుదిట్టంగా అమలుజరిగితే ఉన్నతస్థాయి సమాలోచనలు జరిగే అవకాశాలు పెరుగగలవనీ బ్రిటిష్ ప్రధాని హ్యూమ్ లండన్‌లో అన్నారు.

టర్కీ ప్రధాని ఇస్మెట్ ఇనోనూ గ్రీసు ప్రధాని పపాంద్రియోకు వ్రాసిన ఒక లేఖలో, సైప్రస్‌పై సమాధానాలు తాము చేస్తున్న కృషికి తోడ్పడవలసిందని కోరారు. ఉభయులూ కలసి ప్రయత్నిస్తే ఒక చెంతపైనే సమాధానం కుదరవచ్చునని ఇనోనూ సూచించారు.

లండన్లో సైప్రస్ ప్రతినిధీ, సోవియట్ రాయబారీ నిన్న కలుసుకొని 45 నిమిషాలసేపు మాట్లాడుకొన్నారు. సైప్రస్‌కు రష్యా ఆయుధ సహాయం సరఫరా, ఆదివర నిషయాల గురించి మాట్లాడుకొన్నామనీ, తమ కెంతో సంతృప్తికలిగిందనీ, సైప్రస్‌పట్లన్నదేశాలు సానుభూతి వున్నదనీ, వారు దానిని ఏట్లా వెల్లడించేదీ ఇప్పుడు చెప్పారనీ నిన్నటి ఆనందరం సైప్రస్ ప్రతినిధి లండన్ సోరేరియోవిచ్ అన్నారు.

భారత్ వైద్యసహాయం

టర్కీ విమానదాడులకు గురి అయిన సైప్రస్‌పట్ల ఇదివరకే ఎనసానుభూతిని ప్రకటించిన భారత ప్రభుత్వం బాధితుల సహాయార్థం మందులు వగైరా పంపుతున్నట్లు తెలిసింది.

తెలంగాణాలోమూడు జిల్లాల్లో కరువు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 12 :

వరంగల్లు, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కరువు పరిస్థితులు ఏర్పడినట్లు తెలుస్తున్నది.

వర్షాలు పడనందువల్ల తీవ్రపనులు గూడా సరిగ్గా జరగలేదని వరంగల్లు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. వెంకట్‌రెడ్డి అంటున్నారు.

వరంగల్లు జిల్లాలో చెరువుపనులు అసంగా రోడ్లు వేయించడం, చెరువులు మరమ్మతు చేయించడం మొదలైనపనులు ప్రారంభించవలసిందిగా ప్రభుత్వాన్ని జిల్లాకాంగ్రెస్ కోరి వున్నట్లు గూడా ఆయన పేర్కొంటున్నారు.

కరీంనగర్, మహబూబ్ నగర్‌జిల్లాకాంగ్రెస్ వాదులు గూడా తమజిల్లాల్లో పరిస్థితి కూడా ఇట్లాగే వున్నదని చెబుతున్నారు.

కరీంనగర్‌జిల్లాలో పశ్చాగ్రాసానికి గూడా కరువు ఏర్పడినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో కాలమాన పరిస్థితులు బాగానే వున్నాయని తెలంగాణాలో పర్జాలు పడలేదని, పెరువులు నిండలేదని, నిజాం సాగర్ రిజర్వాయరు మటుకు నిండినదని చెప్పారు.

వివిధ జిల్లాలలో పరిస్థితి ఎట్లావున్నదో తెలుసుకుంటున్నామని. నివేదికలు పూర్తిగా వచ్చిన అనంతరం బాటు రెండురోజుల్లో పరిస్థితి చెబుతామని కూడా రెవిన్యూమంత్రి అన్నారు.

కొన్ని మెట్ట ప్రాంతాలలో పంటలు ఇబ్బందిగా వున్నాయన్నారు. రాయలసీమలో చెరువులు బాగా నిండాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆహారమంత్రి శ్రీ ఏ, బలరామిరెడ్డి నిన్న సికింద్రాబాదులోను, చార్మినార్ ప్రాంతంలోను దాదాపు పాతిక ఆహారధాన్యాల దుకాణాలను పరిశీలించారు. చౌకధరల దుకాణాలు బాగానే పనిచేస్తున్నాయనీ జిల్లాల అమ్మకపు దుకాణాలవారు ఇంకా సక్రమముగా పనిచేయడములేదని, నాలుగైదురోజుల్లో వారు ఒకదారికి రాగలరని భావిస్తున్నానని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

ఒక నారమురోజుంపాటు ఇదేవిధముగా తాము దుకాణాలుచూసి వున్న కష్టసుఖాలు తెలుసుకొని తగు నివారణ చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. తాము వెళ్ళినచోట గోధుమ, బియ్యము తగినన్ని వున్నాయని. కొనుక్కునేవారు గూడా తృప్తిగానే వున్నారని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

భావేకు 103.5 డిగ్రీల జ్వరం

వార్ధా, ఆగస్టు 11: ఆచార్య వినోబా భావేకు పెప్టాయిడ్ ఇంకా తగ్గలేదు.103,5 డిగ్రీలు జ్వరం తగులుతోంది.

డా, గయతోండే ఇవ్వాళ్ల ఆచార్య భావేను పరీక్షించారు. మందు తీసుకోవలసిందని బలవంతపెట్టారు. కాని ఆచార్య భావే తాము ఆగస్టు 15 దాటేదాకా మందుతీసుకునేది లేదన్నారు.

హైదరాబాదు, ఆగస్టు 12 : కర్షిపాలు అమ్మిన దేవాలయాల పంచాయతీలు గుర్తుపాన మీద్దిపోలు 8 వ నెంబర్ మీద స్థిరీకరణ రు. 100 బు జిల్లాగా విధించారు.

కందసారి షుగర్ మిల్లు అమ్మకం

మంచి వర్కింగు కండిషన్‌లో, 75 H.P. మోటార్లు, బిల్డింగ్సుతో రోజు 1 కి 40 టన్నుల చెరకు పట్టగల కెపాసిటీ కందసారి షుగర్ మిల్లు, విశాఖపట్నంజిల్లా, యలమంచిలి తాలూకాలో, అమ్మకమునకు సిద్ధముగాయున్నది. కొనదలచినవారు యీ దిగువ అడ్రసు వారిని సంప్రదించవలెను.

చోడే అప్పారావు యింజనీరింగు వర్క్సు
కాకినాడ-2.

SWASTIK

రైల్వేసర్వీస్ కమిషన్
మద్రాసు
ఎంప్లాయ్‌మెంటు నోటీసు
నెం. 9/64/9/14

ఈ క్రింది రైల్వేలలోనియా క్రింది కేటగిరీలలోగల ఉద్యోగాలకు నిర్ణీత ఫారములలో దరఖాస్తులు 14-9-64 తేదీ సా. 5—30 గంటలవరకు కోరబడుచున్నవి.

సెంట్రల్ రైల్వే-ఎస్ అండ్ టి డిపార్టుమెంటు, సికింద్రాబాదు విభాగము

కేటగిరి I-లేబరేటరీ సూపరింటెండెంటు — స్కేలు రు. 325—575. 1భాలీ. వయస్సు: 30 సం. మించరాదు(అనగా అభ్యర్థులు 2—9—34 నకు ముందు జన్మించి యుండరాదు) అర్హత మరియు అనుభవము : సెంట్రల్లీ లేక ఎల్. ఇ. మెటలర్జీలో డిగ్రీ పొంది 2 సం. అనుభవ ముండవలెను. (ఎ) భ్యాతిగల పారిశ్రామిక సంస్థలో ఒక సంవత్సరము తప్పక శిక్షణ పొందియుండవలెను. మరియు (బి) భ్యాతి గల పారిశ్రామిక సంస్థ లేబరేటరీలో 2 సం. అనుభవము (సి) వివిధ లక్షణములైన ఎలక్ట్రోప్లేటింగు మరియు వాటికి సంబంధమైన లేబరేటరీ పరీక్షలో అనుభవజ్ఞానము లేక కెమిస్ట్రీలో ఎం. ఎస్. సి. డిగ్రీ పొంది మెటలర్జికల్ టెస్టింగు మరియు ఇన్‌స్పెక్షను విషయంలో 2 సం. అనుభవ ముండవలెను లేక కెమిస్ట్రీ మరియు ఫిజిక్సు లో ఎస్సీ గ నుండి మెటలర్జికల్ టెస్టింగు మరియు ఇన్‌స్పెక్షనులలో 4 సం॥ అనుభవ ముండవలెను.

II—జిగ్ మరియు టూల్ డిజైనర్ స్కేలు రు.335-485.భాలీలు2.వయస్సు: 5 సం. మించరాదు. (అనగా అభ్యర్థులు 2—9—29 కి ముందుగ జన్మించి యుండరు.) అర్హత మరియు అనుభవం:మెకానికల్ ఇంజినీరింగులో డిగ్రీ లేక డిప్లమా పొంది ప్రతిగల పారిశ్రామిక సంస్థలో శిక్షణ పొంది యుండవలెను. భారీయెత్తున తయారుచేయు టకు ఫాక్టరీ డ్రాయింగు ఆఫీసు లేక వర్క్‌షాపులో కనీసము 5 సం. అనుభవము కల్గి యుండు కనీసము 2 సం. సీనియర్‌గ పనిచేసి యుండవలెను. ఫిక్చర్సు, జిగ్సు, షీట్ మెటల్ టెంప్సు టూల్సు, పంచెస్ మరియు డైసు గురించి స్వతంత్రముగ డిజైనింగు చేయ గలిసియుండవలెను. టూల్సు స్టీల్సు వివిధము గల స్పెసిఫికేషన్లు, వాటి హీట్ ట్రీటుమెంటు పనిలో డిప్లమా లేక కనీసము 5 సం. అనుభవము పొంది యుండవలెను.

దక్షిణ రైల్వే

IV. సబ్-షెడ్ స్టేషన్ ఆపిసర్ (కెమికల్) : స్కేలు : రు. 130—212. వయస్సు యిండు : 4 వెలల శిక్షణకాలమందు 1కి రు. 130/-లు) 3 భాలీలు (షెడ్యూల్డుకులములకు 1 భాలీ కేటాయింపబడినది) వయస్సు: 19 మరియు 24 సం॥ మధ్య. (అనగా అభ్యర్థి 2-9-40 తేదికి ముందుగా గాని, 1-9-45 తేదీ తర్వాతగాని పుట్టియుండరాదు.) అర్హత: మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష ప్యాసయి, సైన్స్ సర్వీస్‌లో చేసినవి సైన్ సర్వీసు కాలేజి, నాగపూర్ యొక్క డిప్లామాను గాని లేక దానికి సమానమగు డిప్లామానుగాని కలిగి యుండవలెను. ఇతర షరతులు : గేమ్సు, స్పోర్ట్సు/అథ్లెటిక్స్‌లలో ప్రావీణ్యతగల అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును. కనీస శరీర ప్రమాణము: ఎత్తు: 5'-6" ఛాతీ కొలత: 32"-34"

V. లేబొరేటరీ అసిస్టెంటు : స్కేలు రు. 110-200. భాలీ 1 (షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది) వయస్సు: 20 మరియు 30 సం॥ల మధ్య (అనగా 2-9-1934 కు ముందుగా గాని, మరియు 1-9-1944 తరువాతగాని అభ్యర్థి పుట్టి యుండరాదు). అర్హత: కెమిస్ట్రీ, మెటలర్జీ లేక కెమికల్ టెక్నాలజీలో డిగ్రీని కలిగియుండ వలెను. గుర్తింపబడిన ఒక మెటలర్జికల్ లేబొరేటరీలో అనుభవము గల అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.

గమనిక: (I) ఎన్నిక అయిన అభ్యర్థులు, నిబంధనలకు అంగీకారయోగ్యమైన అలవెన్సులకు లోబడి యుందురు.

(II) షెడ్యూలు కులముల అభ్యర్థుల కొరకు కేటాయింపబడిన భాలీలకు ఆలభ్యర్థులలో తగినవారు లభించకపోయినయెడల, అవసరమగు అర్హతలు/అనుభవము, కల్గిన యితర కులములకు చెందిన అభ్యర్థులు ఆలోచింపబడుదురు.

2. ప్రస్తుతం తెలుపబడిన భాలీల సంఖ్య ఉజ్జాయింపు సంఖ్య. ఇది అవసరమునుబట్టి మారుచుండవచ్చును. I నుండి III వరకుగల కేటిగరీలకు యెంచుకొనబడిన అభ్యర్థులు, సర్వీసు అవసరములనుబట్టి సెంట్రల్ రైల్వేలో యెచ్చటైనను నియమించబడవచ్చును.

3. పైన్చు వయోపరిమితి సడలింపులు: (ఎ) 5 యేండ్ల వరకు (i) షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డుతెగల అభ్యర్థులకున్ను (ii) ఫ్రెంచిభాషలో ప్రవేశదశలో విద్యనభ్యసించుచూ ఇండియాలోని మాజీ ఫ్రెంచి స్థావరములలో (పుంటున్న వారికిన్ని) తరువాత యితర పరీక్షలు, యితర భాషలలో ఉత్తీర్ణులైనవారికిన్ని (బి) రిజర్వ్ స్టాఫుకు i నుండి iii మరియు v కేటిగరీలకు 40 సం॥ వరకున్ను; కేటిగరీ iv కు 30 సం॥ల వరకున్ను; (సి) i నుండి iii మరియు v కేటిగరీలకు వార్‌సర్వీస్ అభ్యర్థులకు, వారి యుద్ధకాలపు సర్వీసు, మరియు దాని పైగల టెంటనే ఉ మిలిటరీ సర్వీసులోచేసిన ఉద్యోగము, కలిసినకాలమును, iv వ కేటిగరికి 30 సం॥ల వయోపరిమితివరకున్ను, గజిటెడ్‌ఆఫీసర్లు లేక మేజస్ట్రేట్ల నడ్డనుండి సర్టిఫికేటు దాఖలుపర్చిన యెడలను (డి) రిటైర్డ్ వరకు (i) సిలోన్‌నుండి వంపివేయబడినవారు సిలోన్‌నందలి ఇండియా హైకమిషనర్ నుండి ఇట్టి సర్టిఫికేటు దాఖలుపర్చియెడలను మరియు (ii) ఇండియాలోని మాజీ పోర్చుగీసు స్థావరములైన గోవా, డయ్యు, డామన్ ప్రాంతములవారికిన్ని; (ఇ) ప్రస్తుతము ఉత్తర్వుల ప్రకారము రైల్వే ఉద్యోగములోనున్నవారికిన్ని (అనగా కాజువల్ లేబరర్స్ సర్వీసుమినహా) వయోపరిమితులు పాటింపబడును. పై విధంగాను లేక మరేవిధంగాను సడలింపులకు అర్హులైనవారు, ఆ విషయమును తమ దరఖాస్తు ఫారంలోని మొదటిపుటలో 'పుష్టిన లేదీ' యెదురుగా తప్పక తెలుపవలెను.

4. నిర్ణీత దరఖాస్తుఫారములు (సెంట్రల్ రైల్వే సర్వీసుకమీషనుదగ్గరనున్నా) ముఖ్యమైన రైల్వే స్టేషనులనుండి స్వయముగా 2రూపాయలు (ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులు యాభై నయా పైసలు చెల్లించి పొందగలరు) అభ్యర్థులందరు దరఖాస్తుఫారములపైన్న పేర్కొనబడిన ధరలు (స్టాంపులు స్వీకరింపబడగలరు. 1/- లేక రు. 0-25 నయాపైసలు) సక్రమముగా అనధికారిచేయబడు స్టాంపులుండు టు. 2/- లేక 50 న.పైసలు గల సరిపరుంపబడి, సంతకము చేయబడి, స్టాంపు వేయబడినట్లు నూహపలెను. రు. 1/-లేదా అంతకు పైగా విలువగల స్టాంపులు దరఖాస్తులో అభ్యర్థులు, తమ దరఖాస్తులకు, తప్పక కొత్త పాత ధరలలో తేడా (అనగా రు. 1/-టిని) శిక్షణశాఖ, రైల్వే సర్వీస్ కమిషన్, మద్రాసు వారి పేర క్రాస్డ్ ఇండియన్ పోస్టులు ఆర్డరు తీసికొనవలెను. ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులు 0-25 నయాపైసలకు కొన్న ఫారముల పై దరఖాస్తువేయు చున్నయెడల, వారు దరఖాస్తులో వెంట 0-25 పైసా విలువగల పోస్టలు స్టాంపు వంపవలెను. అందమాన్, నికోబార్ ద్వీపములందలవారు, విదేశాలలో శిక్షణపొందుచున్నవారు, సాదా కాగితముపై తమదరఖాస్తు పంపుచూ, శిక్షణశాఖ దరఖాస్తుఫారం విలువను పంపవలెను.

దరఖాస్తు ఫారములు మద్రాసు సర్వీసు కమిషన్ ఆఫీసులో స్వీకరించబడవు, అమ్మబడవు.

5. అభ్యర్థులు తాము యిటీవల తీసికొన్న ఒక అన్‌టచ్డ్ పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్‌పై సంతకము చేసి, దరఖాస్తు ఫారములో III వ అనెక్చరులో పేర్కొనిన స్థలమునందు తప్పక అతికించవలెను. ఫారములో యేట్టి ఫోటోగ్రాఫు లేకున్నయెడల ఈ ఫోటోగ్రాఫును ఒక భాలీపొట్టాపై సైజు కాగితము యొక్క కుడిచేతివైపు అతికించి, అభ్యర్థి తన పేరు, పుట్టిన తేది తెలిపి, పూర్తి సంతకము చేసి సదరు కాగితమును దరఖాస్తునకు చేర్చవలెను. మరియు వారు తమ దరఖాస్తుతో ఈ క్రింది వానిని జతపర్చవలెను. (i) లోగడ, ప్రస్తుతము యేదైన ఉద్యోగము చేసి యున్నయెడల వాని అనుభవమువివరములు తెలియజేయుస్టేటుమెంటు(ii) తమ అభ్యర్థిత్వముయొక్క ఫలితములను తెలియపర్చుటకు అభ్యర్థులు 15 పైసలస్టాంపులు అంటించిన స్వంత అడ్రసు వ్రాసి స్టాంపు చేయని కవరున్నూ, (iv) కావలసిన సర్టిఫికేట్ల కాపీలన్నియు దరఖాస్తు ఫారములో తెలిపినట్లు 'అటెస్టేషన్ ఫారము'నందలి 'గుర్తింపు సర్టిఫికేటు' పై సంతకము చేయు అధికారముగలవారిచే అటెస్టు చేయించి దరఖాస్తుఫారమునకు జతపర్చి పంపవలెను.

దరఖాస్తు ఫారములోగల ప్రింటెడ్‌కార్డు/షీటుపైన స్టాంపులుగాని, లేక భర్తీచేయుట గాని అక్కరలేదు.

6. టెస్టు/ఇంటర్వ్యూలకు పిలువబడిన షె.కు./షె.తె. అభ్యర్థులకు వారి ప్రయాణములకై ఉచిత రైల్వే పాసులు ఇవ్వబడును.

7. ఇదివరకే ప్రభుత్వ ఉద్యోగములో (రైల్వేతో సహా) శాశ్వతముగా లేక తాత్కాలికముగా సర్వీసులో నుండువారు తమ దరఖాస్తులను తమ అధికార్లద్వారా 14-9-64 తేదీనాటికి లేక అంతకుముందుగా కమిషన్ వారికి చేరువట్లు పంపవలెను. ఇలా పంపబడే దరఖాస్తులు కమిషన్ ఆఫీసునకు చేరుటకు అవసరమగునని వారికి అనుమానమున్న యెడల వారు తమ దరఖాస్తులను నిర్ణీత ఫారములో అన్ని వివరములు పూర్తిచేసి కమిషన్‌కు ఆఖరు గడువు తేదీలోగా చేరునట్లు పంపుచు, ఈ విషయమును అదే సమయములో తమ అధికారులకు కూడా తెలుపవలెను. ఇట్టి దరఖాస్తులు తాత్కాలికముగా గుర్తింపబడును. కాని ఈ దరఖాస్తుదారులు అధికారులనుండి "నిరాక్షేపణ సర్టిఫికేటు" దాఖలు పరచనిచో పరీక్షకు/ఇంటర్వ్యూకు అనుమతింపబడరు.

8. ఒకటికంటె ఎక్కువ కేటగరీలకు దరఖాస్తు చేయగోరువారు, ఒక్కొక్క కేటగరీకి వేరు వేరు దరఖాస్తులు పంపుకొనవలెను. ఈ ఎంప్లాయిమెంటు నోటీసు వెంబరు, ఏ కేటగరీకి దరఖాస్తు చేయుచుదియు దరఖాస్తుగల కవరుపైన, దరఖాస్తుపైన తప్పక వ్రాసి శ. కటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, తెథ (డల్‌రోడ్, మద్రాసు-6 వారికి సదరు కవరు పంపవలెను.

9. IVవ కేటగరికి ఎన్నుకోబడిన అభ్యర్థులు తమకుమించినసిద్ధాంతులోతప్ప, సాధారణముగా శిక్షణనుండి విరమించుకొన జనుమతింపబడరు. మరియు యెన్నుకోబడినవారు తాము విజయవంతముగా శిక్షణ పూర్తిచేసిన తరువాత రైల్వేవారు కోరే పక్షములో కనీసం రెండేండ్ల కాలము రైల్వేలో పనిచేయవలెను. అట్లు చేయకున్నయెడల, తమ శిక్షణకైన డబ్బునంతయు తిరుగు చెల్లించుకొనవలెను. శిక్షణ ప్రారంభించుటకు ముందుగా ఒక ఇన్‌డెమ్నిటీ బాండున్నూ, ఒక సెక్యూరిటీయు అప్రెంటిస్ షిప్ ప్రారంభించుటకు ముందుగా వ్రాసి యివ్వవలెను.

10. (ఎ) అటెస్టెడ్ సర్టిఫికేట్లు/ఫోటోగ్రాఫులు లేకుండా పంపినన్నూ, (బి) సంతకము చేయకపంపినను, లేక సక్రమముగా పూర్తిచేయకపంపినను (సి) దిద్దుడులు,మార్పులు, కొట్టివేతలు వగైరాలు వున్నన్నూ, (డి) వేరు వేరుసిరాలతో వ్రాసినను అట్టి దరఖాస్తులు నిరాకరింపబడును. వేరుగా గాని, డిపార్టుమెంటుద్వారాగాని, గడువుగడిచి దాఖలై దరఖాస్తులుకూడా నిరాకరింపబడును.

11. అభ్యర్థులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. కాన్వాసింగ్ యే రూపములోచేసికొన్నా అభ్యర్థి అనర్హుడగును.

వర్గప్రకటనలు

కావలెను

Agents wanted to secure orders for our attractive Calendars. Over 300 designs. Easy terms. Oriental Calendar Mfg. Co., Sec (26), Calcutta-14.

ఇంటి స్థలము అమ్మకము

ఉత్తర తిరుపతిలో, లోగడ రెడ్డి అండ్ రెడ్డి లంపెటి చింది, తిలక్‌రోడ్ నందున్న 85 అడి × 129అడిల ఇంటి నివేశన స్థలం విక్రయింపబడును. వివరములకు: డాక్టర్ సి.నుత్తయ్య రేణిగుంట వారికి వ్రాయండి.

అమ్మకము

8,000 టబ్బర్లు డిపాసిటి కలిగి నుంచి కండి పనులోనున్న ఎ పెట్రోలు టాంకర్లు అమ్మబడును. వీనికి మద్రాసు, ఆంధ్రా మరియు మైసూరులకు శాశ్వతమైన పర్మిట్లు గలవు. వివరాలకు: బాక్సు నెం. 2347 C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు-1 కు వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటిఫికేషన్

గుంటూరుజిల్లా, ఒంగోలు తాలూకా, తిమ్మసముద్రం గ్రామంలో "పోపూరి అచ్చమ్మగారి సత్రం" అని పిలువబడు ధర్మసంస్థ దిగువ షెడ్యూల్సులో నివరించబడినట్లు సక్రమముగా నిర్వహింపబడుటలేదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమునకు విన్నపములు వచ్చినందునునూ;

సదరు ధర్మాదాయ సంస్థ సక్రమముగా నిర్వహింపబడుటలేదని ప్రభుత్వము వారు నమ్ముటకు తగిన కారణములు వున్నందుననూ,

సదరు ధర్మాదాయ సంస్థ సక్రమ నిర్వహణ కొరకు ప్రభుత్వమువారు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టము 1951 (Act XIX of 1951)లోని, మరియు దాని ననుసరించి చేయబడిన నిబంధనలన్నియు, ఈ సత్రమునకు వర్తింపజేయుట అవసరమని గుర్తించియున్నారనియు;

అందుచేత సదరు చట్టమియొక్క సెక్షన్ 3 లోని సబ్ సెక్షన్ (1) ననుసరించి సంక్రమింపజేయబడిన అధికారము ననుసరించి ఆంధ్రప్రదేశ్ గవర్నరువారు, సదరు చట్టము యొక్క నిబంధనలు మరియు అందుతో చేర్చబడిన నియమము లన్నిటిని, ఈ ధర్మాదాయ సంస్థకు వర్తింపజేయు సంకల్పించి యున్నారనియు;

ఇప్పుడు,అందుచేత సదరు సబ్‌సెక్షను(1) యందలి నిబంధన ప్రకారం సదరు చట్టమును, మరియు దాని క్రింద తయారైన నిబంధనలున్నూ ఈ ధర్మ సంస్థకు వర్తింపజేయు విషయములో ఆక్షేపణ గల వ్యక్తులు, అందుకు తగిన కారణములను, ఈ ప్రకటన గెజెట్‌లో ప్రచురింపబడిన తేదీ మొదలుకొని రెండు నెలల్లోగా తెలుపుకొనవచ్చునని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

పై తేదీనగాని, అంతకు ముందుగాగాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హౌస్ (ఎండోమెంటు) శాఖ, సెకెండ్ సెక్రటరీ వారికి పై విషయమై దాఖలు చేయబడు ఎట్టి నివేదికలైనను అందుకొనబడి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే తగు రీతిగా పరిశీలింపబడును.

ఎ. ఆర్. గోపాలన్,
డెప్యూటీ సెక్రెటరీ టు ది గవర్నమెంట్
హోమ్ డిపార్టుమెంటు.

షెడ్యూలు

1. 1946వ సంవత్సరమునకు ముందటి సత్రపు లెక్కలు పోజరుపరచలేదు.
2. 1946వ సంవత్సరమునుండి సత్రపు లెక్కలు సరిగ్గ వుంచడములేదు. మరియు వాటికి సక్రమమైన ఓచర్లు, రశీదులు లేవు.
3. ట్రస్టీ శ్రీ ముద్దున పూర్ణయ్య రూ. 940-6-0 లను 1960 మార్చి అంతమునాటికి అనవద్దే యుంచుకొని దానిని ఏ బ్యాంకులోగాని వేయక ధర్మనిధికి రావలసియున్న పడ్డిని రాకుండ చేసియున్నారు.
4. ఇన్‌స్పెక్టరు, హెచ్. అర్. & సి. ఇ. ఒంగోలువారు లెక్కలు సరిచూచు నిమిత్తం కోరినపుడు ఆ మొత్తమును దాఖలుచేయలేదు.
5. సత్రం శ్రేయస్సు ననుసరించి బహిరంగ వేలమున ఎండోమెంటు లీజులివ్వబడడములేదు
6. చాలా సంవత్సరములనుండి ప్రత్యేమైన ఏర్పాట్లులేనవి లీజునకు యివ్వబడుట వలన ట్రస్టుకు అనేక యేండ్లుగా సుమారు రూ. 1,150/- నష్టము కలుగుచున్నది.
7. సత్రమునకు సంబంధించిన లెక్కలు యింతవరకు ఆడిట్ చేయబడలేదు.
8. సత్రములో అధితులకు నివాసము కల్పించుటకు బదులు ట్రస్టీలు తమ పాంత ధాన్యమును నిలువచేయుటకు ఉపయోగించుచున్నారు,
9. ధాన్యము వగైరాలు నిలువజేయబడుచుండుటవలన సత్రము భవనము క్రమముగా శిథిలమగుచున్నది.
10. సత్రము భవనమునకు పశాలములో అవసరమైన మరమత్తులుచేయుటకు ట్రస్టీలు శ్రద్ధ చూపలేదు.
11. అతిథులైన బ్రాహ్మణులకు భోజన వసతులు కల్పించలేదు.
12. సత్రముయొక్క సంవత్సరాదాయమును బ్యాంకులోవేసి అందుమూలమున సత్రమునకు నడ్డి ఆదాయము కల్పించలేదు.

క్రీడారంగం

రామచంద్ర మెమోరియల్ క్రికెట్ :

ఆంధ్రజట్టు ఎన్నికకు గుంటూరులో ఆటలు

ఆగస్టు 22, 23, 24 తేదీల్లో కేరళతో పోటీ

గుంటూరు, ఆగస్టు 12; రామచంద్ర మెమోరియల్ అంతర సంఘాల క్రికెట్ మ్యాచి కేరళ, ఆంధ్ర ప్రదేశ్‌ల మధ్య ఆగస్టు 22, 23, 24 తేదీలలో కన్నూర్ వద్ద జరుగుతుంది.

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కౌన్సిల్ జాన్ కార్యదర్శి శ్రీ టి. సత్యయ్య యీ విధంగా వ్రాస్తున్నారు, "టోర్నమెంట్‌కు సెలెక్షన్ పోటీలు ఆగస్టు 16 నుంచి గుంటూరునద్ద ప్రారంభం జరుగుతాయి. ట్రయల్ మ్యాచిలో పాల్గొనగోరేవారి జాబితాను పంపవలసినదిగా, సంఘానికి అనుబంధమై ఉన్న క్లబ్బులను కోరుతున్నాము. ఈ జాబితాలను శ్రీ కె. ఎస్. సుబ్బయ్యపిళ్లై, 'బెల్లవిస్టా' పన్నావారితోటు, గుంటూరు-4 రునామాకు పంపాలి. ఎన్నిక చేయబడిన ఆటగాళ్ళు యీ 22 నుంచి కేరళతో ఆడేందుకు తిరువేంద్రంకు ప్రయాణాల కావలసిన సిద్ధంగా ఉండాలి. తిరుగు ప్రయాణంలో మద్రాసులోగూడా అడవలసి రావచ్చు. ఈ ఆటగాళ్ళు స్వంత నిరాలు జాబితాను తెప్పించుకోవాలి."

(స్వ. వి.)

మదరాసు. కేరళ రంజీ మ్యాచి

కాలికట్, ఆగస్టు 11: కేరళ, మదరాసు రంజీట్రా ఫీ మ్యాచ్ డిశంబర్ ఆఖరువారంలో పెల్లి వెర్రీవద్ద నిర్వహింపబడుతుంది. కేరళ జట్టు ఎన్నిక యీ 14, 15. 16 తేదీలలో తిరువనితురావద్ద జరుగుతుంది.

జాతీయ టెన్నిస్‌లో శాంగ్‌స్టర్, ముల్లిగన్‌లు

కలకత్తా, ఆగస్టు 11: డిశంబర్ 25 నుంచి కలకత్తాలో జరుగనున్న జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో అయిదు గురు ప్రముఖ అంతర్జాతీయ ఆటగాళ్లు పాల్గొంటారు. వారు స్టెఫ్ శాంగ్‌స్టర్, రోజర్ టైలర్ (బిటన్), మార్టిన్ ముల్లిగన్ (ఆస్ట్రేలియా), ఫ్రాంక్ ఫ్రావెలింగ్, డొనాల్డ్ డెల్ (అమెరికా.)

స్పెయిన్ టెన్నిస్ ప్రముఖుడు మాన్యుయల్ సంతానా, పశ్చిమజర్మనీ ఆటగాడు ఎల్కెర్ట్ బంగర్ట్‌లతో గూడా ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయని అఖిలభారత లాన్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ సుమంత్ మిశ్రా తెలియజేశారు.

అఖిలభారత హాల్డ్‌కోర్ట్ ఛాంపియన్‌షిప్ పబ్లిక్ పార్కులో 1 నుంచి 8 వరకు హైదరాబాద్‌వద్ద జరుగుతాయి.

లాల్ మిశ్రాఓటమి

న్యూపోర్ట్ (రోస్‌బరెలెడ్) భారత డేవిస్‌కప్ ఆటగాడు ప్రేమ్‌జత్‌లాల్ హైదరాబాద్ ఆటగాడు శివప్రకాశ్ మిశ్రా, విన్న యిక్కడ జరిగిన న్యూపోర్ట్ ఇన్విటేషన్ లాన్ టెన్నిస్ టూర్నమెంట్ రెండవ వరుస పోటీలో ఓడిపోయారు.

టోక్యోహాకీ బల్‌బీర్ ఎన్నిక

అమృత్‌సర్ ఆగస్టు 11: రైల్వే ఆటగాడు బల్‌బీర్‌సింగ్, భారత ఒలింపిక్ హాకీ జట్టులో 18 వ సభ్యుడుగా ఎన్నిక చేయబడ్డట్లు భారత హాకీ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అశ్వనీ కుమార్ ప్రకటించారు.

పాక్ ఒలింపిక్ హాకీ జట్టు పరాజయం

రావల్పిండి ఆగస్టు 11: అబోటాబాద్ వద్ద జరిగిన రెండవ ఎన్నికలిపిక్ మ్యాచిలో సర్గోధాపాక్ జట్టు 3-1 గోలులతో ఓడించింది.

ఒలింపిక్ జట్టు సర్గోధాను నిన్న 7-1 గోలులతో ఓడించి ఉంది.

అమెరికన్ టెన్నిస్‌లో భారతీయుల ఓటమి

క్లైన్‌కోవ్ (న్యూయార్క్), ఆగస్టు 10: నాసౌబెన్ టెన్నిస్ టోర్నమెంట్ డబుల్స్ పైనల్‌లో అమెరికన్ ఆటగాళ్ళు సి. గ్రెబ్నర్, ఎం. రీసెన్‌లు భారతదేశానికి చెందిన ప్రేమ్‌జత్‌లాల్, ఎన్. పి. మిశ్రాలను 2-6, 13-11, 6-2, 4-6, 6-3 గేములలో ఓడించారు.

స్టీవెన్స్‌కప్ ఫైనల్‌లో బాబ్జీ వైఫల్యం

న్యూపోర్ట్: ఆగస్టు 10: డేవిస్ కప్ ఫైనల్‌లో ప్రారంభించబడిన స్టీవెన్స్‌కప్ టూర్నమెంటులో అమెరికా, తుది సింగిల్స్ మ్యాచీలను రెండింటిని గెల్చుకొన్నది.

ఆంబ్రిడ్జ్ ఆటగాడు పి. స్టీల్, భారత ఆటగాడు జె. ఎం. మెహతాను (6-3. 7-9, 6-3) న్యూయార్క్ ఆటగాడు దల్లియు. మిల్లికిన్ మదరాసుకు చెందిన ఎం. వి. బాబ్జీని (6-3, 6-2) ఓడించారు.

మైసూర్ ఫుట్‌బాల్ అసోసియేషన్ రద్దు

బెంగుళూరు, ఆగస్టు 10: అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య, మైసూరురాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్‌ను రద్దుచేసి, రాష్ట్ర అసోసియేషన్‌కు సంబంధించిన వ్యవహారాలన్నిటికీ స్వయంగా స్వీకరించింది.

ధాగే బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్

హైదరాబాద్, ఆగస్టు 11: వి.కె. ధాగే బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఆగస్టు 18న ఇ. ఎం. ఇ (మూడవ పటాలం) స్టేడియం టార్‌బండ్‌వద్ద జరుగుతుంది.

స్టేట్ బ్యాంకు ఉద్యోగులు
కొత్త సౌకర్యాలు: డైరెక్టర్ల ప్రకటన

బొంబాయి, ఆగస్టు 11: స్టేట్ బ్యాంకు ఉద్యోగులకు కొత్త సౌకర్యాలు కల్పిస్తూ ఆ బ్యాంకు డైరెక్టర్లు ఒక ప్రకటన చేశారు.

ఈ సౌకర్యాలను అనుసరించి 300 మంది ఆఫీసర్ల జీతకొలతలు ఈ సంవత్సరం సెప్టెంబరునుంచి 10 శాతం పెరుగుతాయి:

దేశాయ్ అవార్డు ప్రకారం 4 వ తరగతి ప్రాంతాలలోవున్న ఈ బ్యాంకుశాఖలకు అన్ని అనుబంధ కార్యాలయాలను, ఉపకార్యాలయాలను మూడవతరగతి ప్రాంతం క్రిందకు వస్తున్నట్లు డైరెక్టర్లు నిర్ణయించివుండువల్ల ఈ సౌకర్యం ఇట్లా ఒనగూడివస్తున్నది.

ఇంతవరకు బ్యాంకు ఉద్యోగులకు వైద్య సౌకర్యం సమకూర్చబడుతున్నది. ఇప్పుడు ఈ సౌకర్యాన్ని ఉద్యోగుల కుటుంబాలకుగూడా ఆనుపరించనున్నారు.

నెహ్రూఫోటోల ప్రదర్శన

మద్రాసు, ఆగస్టు 11: భారత రైల్వేలకు సంబంధించి జరిగిన ఐయా ప్రారంభోత్సవ, సభాధికార్యక్రమాల్లో శ్రీ నెహ్రూ పాల్గొన్న సందర్భంగా తీసిన ఫోటోల ప్రదర్శన దక్షిణ రైల్వే హెడ్డాఫీసు ఏనకాల నిర్మించిన మూడవ భవనంలో ఏర్పాటు చేయబడింది. 159 ఫోటోలున్న ఈ ప్రదర్శనకు గత సాయంత్రం దక్షిణ రైల్వేసీనియర్ డివ్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఇ.జి. కోటీశ్వరన్ ప్రారంభోత్సవం జరిపారు.

నేడు, రేపు ఇక్కడా, 13, 14 తేదీలలో పెరంబూర్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ (ఈస్ట్)లో మా నిర్వహించబడే ఈ ప్రదర్శనలో కర్నూలు డొరంగాబాద్ లలో తీయబడిన శ్రీ నెహ్రూ ఫోటోలు కూడా ఉన్నాయి. నేడు, రేపు సాయంత్రం 5 నుండి 8 గం. ల వరకు 13 వ తేదీ (పెరంబూర్‌లో) మధ్యాహ్నం 2—30 నుండి 8 గం. ల వరకు, 14 వ తేదీ ఉదయం 8.30 గం. ల నుండి 12—30 గం. ల వరకు ఈ ప్రదర్శనను చూడవచ్చు.

సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ కోటీశ్వరన్ రానే, ప్రజా సంబంధాల అధికారి శ్రీ తిరుస్వామి వారికి స్వాగతం పలికి, ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపవలసిందిగా కోరారు.

ప్రశాంతి విద్యన్యాసాల ప్రారంభోత్సవం

మద్రాసు, ఆగస్టు 11: ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం 13 వ తేదీ సా. 6 గంటలకు రాయపేట పీటర్సు రోడ్డులో న్యూ కాలేజికి ఎదురుగావున్న "అన్నాసాహెబ్"లో శ్రీశ్రీ సత్యసాయిబాబావారి (పుట్టపర్తి) సమక్షములో ప్రశాంతి విద్యన్యాసాలను ప్రారంభిస్తారు. తరువాత 13 నుంచి 19 వ తేదీలకు శ్రీరామ, శ్రీకృష్ణ సప్తాహం జరుగుతుంది.

మదరాసు వార్తలు
వెల్నాడు మహాసభ ప్రారంభం
కంచి, శృంగేరి పీఠాధిపతుల ఆశీస్సులు

మద్రాస్, ఆగస్టు 11: శ్రీకంచికామకోటి, శృంగేరి శారదా పీఠాధిపతుల ఆశీస్సులతో వేల్నాడు మహాసభ ఏర్పడింది. గోతి నారాయణస్వామిచెట్టి రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర వివాహమందిర్‌లో జరిగిన సభకు శ్రీ వి. వెంకటశేషయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమం వేదపఠనం, శ్రీరుగంటి సిద్ధాంతి సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే పూజలతో ప్రారంభమైంది. జగద్గురు శ్రీ గోస్వామి శ్రీ బ్రిజరత్నలాల్జీ మహారాజ్ స్వయంగావచ్చి సభను ఆశీర్వదించారు. బ్రహ్మశ్రీ మాండలీక వేంకటశాస్త్రి ప్రారంభోపన్యాసములో ధర్మమునుయొక్క ప్రాధాన్యమును వివరించి సభ ధన్యవాదములు వేయడానికి ప్రతివారు అంకితము గావాలన్నారు. శ్రీయోగి శుద్ధానంద భారతికూడా సందేశం ఇచ్చారు. శ్రీ కందాళ పల్లిచార్యులవారు, శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు భక్తిగీతాలను పాడారు. శ్రీ శిష్ట్లా రామకృష్ణశాస్త్రి ఉపన్యసించారు. శ్రీ టి. వెంకటసుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు. ఈ సందర్భముగ సమావేశానంతరం శ్రీ పి. సూర్యనారాయణ సభకు కుటుంబాలతోసహావచ్చి వారికి విందు చేశారు.

యల్. ఐ. సి. భవనం
మీంచి దూకి ఆత్మహత్య

మద్రాస్, ఆగస్టు 11: మద్రాస్ నగరములో ఒక హోటల్లో పనిచేస్తున్న పనివాడు ఇవాళ మధ్యాహ్నం హోటలోడ్డులోని 14 అంతస్తుల యల్. ఐ. సి. భవనమునుంచి దూకి మరణించాడు.

ఇతనిపేరు శంకర్. ఇంకో పనివానితోకలసి జీవితబీమాసంస్థ భవనానికి వచ్చాడు. మధ్యాహ్నం మూడు నాలుగు గంటలమధ్య లిఫ్టు ఎక్కి భవనం పైఅంతస్తుకు వెళ్లాడు. ఆ సమయంలో జనాన్ని మామూలుగా పైకి పోనిస్తూ వుంటారు. అట్లాగే ఇతను వెళ్లాడు కాని అక్కడకు చేరినతరువాత హఠాత్తుగా మౌంటురోడ్డుమీదికి దూకాడు. వెంటనే మరణించాడు.

అతని జేబులో ఒక ఉ

ఉక్కు కర్మాగారాలకు స్థలాల నిర్ణయం

సంజీవరెడ్డి సుధాపితాలపై విశ్వనాథం, గోపాలకృష్ణయ్యల విమర్శలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11: దక్షిణాదిని స్థాపించే ఉక్కు కర్మాగారం విషయమై కేంద్రమంత్రి నీలం సంజీవరెడ్డి చెబుతున్న మాటలు ద్రవిణుల సంఘం భావాలకు భిన్నంగా కనిపించటం విచారకరమని శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్యాఖ్యానించారు.

శ్రీ విశ్వనాథం ఇంకా ఇట్లా అన్నారు: రమారమి పద్దెనిమిది మాసాంత్రితం కొత్త ఉక్కు కర్మాగారాల నిర్మాణపు ప్రసక్తి వచ్చినప్పుడు రెండు రేవులను అనుకొనివున్న కేంద్రలలో వీటిని నిర్మిరనవలసిందనీ, అది ఆర్థికముగా దేశానికి లాభదాయకమనీ పరదేశీ ప్రజీలు చెప్పారు. దానిపై గోదావర్గర బలమ నిర్మించదలిచామనీ, అందుకు తగిన పరిశోధనలు చేస్తున్నామనీ అప్పటిమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హైదరాబాదులో చెప్పివున్నారు. అదేమాట మరో రెండు మూడు పర్యాయాలు కూడా చెప్పారు.

దానిని పురస్కరించుకొనే విశాఖపట్నంలో స్థల సంబంధమైన ఏర్పాట్లు జరుగుతూ వచ్చాయి.

ఈరోజు అకస్మాత్తుగా కొత్తమంత్రి రాగానే, కొత్త ఆలోచన, దానికి కొత్త సమర్థింపు రావటమనేది దేశానికి శ్రేయస్కరం కాదు. ఎవరూ అనదేదే ఈయన విశాఖపట్నంలో స్థిరపరచాలనే వారు అంతా ప్రాంతీయవాదులనీ, తాము విస్తృతజాతీయవాదులనీ చెప్పటం చాలా ఆశ్చర్యంగావుంది. ఇది కాంగ్రెసీయత్వము. ప్రాంతీయత అడ్డుగా పైకి వచ్చిన పెద్దలు ఇతరులపై అట్టి నిందను మోపుట సహజము. కాని ఇతరులు దీని నిజమును తెలుసుకోగలరని మాత్రము తెలుసుకోకలరని మాత్రము నేను కనుక చేస్తున్నాను.

ఇది ప్రాంతీయత సంబంధమైనట్టిదని పదిమార్లు చెప్పటంలోకూడా అర్థంలేదు. ఈ దేశంలోని అన్ని ప్రాంతాలనూ ఒక విధమైన సమానస్థాయికి తీసుకురావటము కేంద్ర ప్రభుత్వధర్మం ఇదివరకే ఈ ప్రాంతంలో ఏర్పాటు అయివచానని సందిగ్ధావస్థకు తీసుకొనివచ్చుట జాతీయ ధర్మమని ప్రవచించుట, ప్రవచించినవారి మనస్సును ప్రక్షుభితము చేస్తుందిగాని మరొకటికాదు.

ఇప్పుడైనా కేవలం హేతువులో ఆసక్తిమాని మొదట అనుకొన్న ప్రదేశానికి విశాఖపట్నాన్ని స్థిరముచేయాలనే ఆలోచనమంత్రిగారికి సన్నుందని నేను ఆశిస్తున్నాను.

ఇది ముఖ్యమంత్రులు ఆలోచించాలి. మనలో మనకు దెబ్బలాటలు రకూడదనిపించిన కొత్తపూహలు ఈ సమస్యకు అవసరం,

వావిలాల విమర్శ

శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ విధంగా ప్రకటిస్తున్నారు, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సందర్భంలో స్థానికాభిమానం రేకెత్తించి రాయలసీమవారిలో రాష్ట్రానికి వ్యతిరేకంగా వాదించిన శ్రీ సంజీవరెడ్డి ఈవాడు ఉక్కు కర్మాగారం విషయంలో స్థానికాభిమానం రేకెత్తించవద్దని అనటం ఆశ్చర్యంగా వుంది. విశాఖకు కొత్తగూడెమును ఎదురుపక్షంగా తయారుచేశారు. నేలమీద వెయివేలని. గోవాకు హోనవేటను తోటిచూపుతున్నారు. కేంద్రానికెళ్ళిన ఆంధ్రవాదులలో ఆంధ్రులను మరువనివారు లేరు. ఈ ఉక్కుఫాక్టరీ సమస్యలో శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రను మరువరాదని ఆశిస్తున్నాను.

ముఖ్యమంత్రులసమావేశానికి మద్రాస్ విముఖత

మద్రాస్, ఆగస్టు 11: దక్షిణాదిన స్థాపించదలచిన ఉక్కు కర్మాగారానికి స్థల నిర్ణయం ఆంధ్ర, మద్రాస్, మైసూరు ముఖ్యమంత్రులు సమావేశమై చేయవచ్చని కేంద్ర ఉక్కు, గనులమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చేసిన సూచనపై ఇక్కడ అనుకూల అభిప్రాయం వెల్లడికాలేదు. సాంకేతిక సమస్యపై ముఖ్యమంత్రుల చర్చ సరియైన పద్ధతిగాదని ఒక అభిప్రాయం వుంది.

మైసూరిగ్నైట్, నీలం ఇనుము ఆధారముగా ఉక్కు కర్మాగారం ఏర్పాటు ప్రతిపాదనకు వెనకాల పదిసంవత్సరాల చరిత్ర వుంది. రాష్ట్ర పథకముగా ప్రారంభమైన లిగ్నైటు పథకాలు కేంద్రపథకముగా చేపట్టబడింది. ప్రాజెక్టు ఆర్థిక గిట్టుబాటు విషయమై అనేకసంవత్సరాలుగా దర్యాప్తు జరుగుతున్నది. ప్రాజెక్టు వివేదికను త్వరగా చేయడానికి బజార్ లండ్ కంపెనిని నియమించారు. వారి నివేదిక అనుకూలమైనట్లయితే దానిని అమలు జరుపుటకు చర్యలు తీసుకోవాలి.

న్యూఢిల్లీ—విశాఖ. గోవా—మైసూరు ప్రాంతాలలో ఉక్కు కర్మాగారం స్థాపనను మద్రాస్ వ్యతిరేకించగా. ఈ రెండు ప్రదేశాలకు గూర్చి ఇంకా నివేదికలు రావలసివున్నాయి. అని వచ్చేవరకు సరియైన ప్రాజెక్టు ఆగాలంటే ఉక్కుకర్మాగారం స్థాపన ఆలస్యమౌతుంది. అటువంటి ఆలస్యానికి దక్షిణాదివారు సహించలేరు, ఉక్కు సంబంధాలు సిఫార్సులనుబట్టి కేంద్రము శీఘ్రంగా నిర్ణయానికి రాగలదని ప్రభుత్వవర్గాలు భావిస్తున్నారు.

ఉన్నితన్ సంఘం సిఫార్సులు

మంత్రివర్గ ఉపసంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ ఉపసంఘం గ్రామోద్యోగుల సమస్యపై ఉన్నితన్ సంఘ నివేదికను పరిశీలించుటకు ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం ఇవాళ సచివాలయంలో రెవిన్యూశాఖ మంత్రిగారి సమావేశమైంది. లిక్విడేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్య మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య హాజరయ్యారు. ఆర్థికమంత్రి, పురపాలక సంఘాల మంత్రి హాజరుకాలేదు.

ఉన్నితన్ సంఘం సిఫార్సులు కఠినముగా వున్నాయనే మంత్రివర్గము ఈ ఉపసంఘాన్ని నియమించిందని, గ్రామోద్యోగుల సంఘాల ప్రతినిధులు చెప్పేది తెలుసుకున్నాక తాము మంత్రివర్గానికి తమ నివేదికను ఇస్తామని రెవిన్యూమంత్రి చెప్పారు,

అధిక ఆహారధరల పట్ల నిరసన

రాజధానిలో ప్రతి పక్షాల ప్రదర్శనం

హైదరాబాద్, ఆగస్టు 8: ప్రభుత్వం అధిక ధరలను అదుపులో వుంచలేక పోయిందుకు అసమ్మతి సూచకంగా కమ్యూనిస్టు పార్టీ దక్షిణ పక్షము మినహా, ప్రతిపక్షాలు ఇవాళ మధ్యాహ్నం మూడుగంటలకు చార్మినార్ నుంచి రాజభవన్ వరకు ఊరేగింపు జరిపినవి. ఈ ఊరేగింపులో సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ బద్రివిశాల్ పిట్టీ, శ్రీ వందేమాతరం రామచంద్రరావు, శ్రీ దేవేంద్రపురి గోస్వామి ప్రభృతులు పాల్గొన్నారు.

చార్మినార్‌నుంచి పథర్‌గట్టి అప్‌జల్‌గంజ్ ఉస్మాన్‌గంజ్, మోజ్జం జాహిమార్కెట్, అబిడ్ రోడ్డుల మీదుగా లక్కుపథకకు ఆహారధాన్యాలను అందజేయాలి, లంచ గొండితనము నిర్మూలించాలి అనే నినాదాలతో వెళ్ళిన ఈ ఊరేగింపు రాజభవన్‌కు కొన్ని ఫర్లాంగుల దూరములో ఆపుజేయబడింది.

జంటనగరాలకు 7500 క్వింటాల్లు ఆహారధాన్యాలను సరఫరా చేయాలని, బియ్యం కిలో బుటికి 47 పైసలు చొప్పున, గోధుమ 45 పైసలు చొప్పున చౌకదుకాణాలు అందజేయాలనీ ప్రతి 2000 మంది జనాభాకు ఒక చౌకధర దుకాణమును తెరవాలని ఊరేగింపువారు కోరుతున్నారు.

ఈ ఊరేగింపుతో పోలిసు బందోబస్తు పండిగా వుంది.

రాజధానిలో ఆహార పరిస్థితి

చర్చకు 21 న కార్పరేషన్ అవసర సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 12: ప్రతిపక్ష సభ్యుల కోర్కెను పురస్కరించుకొని జంటనగరాల్లో దాదాపు హీనమవుతున్న ఆహార పరిస్థితిగూర్చి చర్చించడానికి ఆగస్టు 21న హైదరాబాద్ మునిసిపలు కార్పరేషన్ అత్యవసర సమావేశము జరుగనున్నది. మునిసిపల్ కాంగ్రెసుపార్టీ ఒకరోజుముందు సమావేశమై ఈ క్లిష్టసమస్యపై పార్టీసభ్యులు అనుసరించవలసిన విధానమును నిర్ణయిస్తాను.

సమన్వయ సంఘం ఏర్పాటు

ప్రదేశ్ సివిల్‌బోర్డు ఖరారుచేసిన మునిసిపలు కాంగ్రెసుపార్టీ సంబంధాల ననుసరించి జంట కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి, ప్రదేశ్‌కాంగ్రెస్ సంఘం కార్యదర్శి, మేయరు, మునిసిపలు కాంగ్రెసుపార్టీ నాయకుడు, మరో ఇద్దరు సభ్యులతో ఒక సమన్వయ సంఘం ఏర్పాటు కానున్నది. ఈ సమన్వయసంఘము వివిధ రంగాలతో సంస్థ, మునిసిపలు కాంగ్రెసుపార్టీల మధ్య అనుబంధంగా వుంటుంది.

పార్టీ అనుమతిలేకుండా స్థానిసంఘం ప్రత్యేక సంఘాలు, కార్పరేషన్ గ్రాంట్లు, వగైరాలు మంజూరు చేయడానికి వీలులేదని మేయర్ నిర్ణయించారు.

ముఖ్యమంత్రి మద్రాస్ ప్రయాణం రద్దు

హైదరాబాద్, ఆగస్టు 12: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు తమ మద్రాస్ ప్రయాణాన్ని రద్దుచేసుకున్నారు. మద్రాస్ వెళ్ళవలసిన విమానము తెరువుగుంటలు అలస్యం కానున్నందున శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ పర్యటనను నేటికి రద్దుచేసుకున్నట్లు తెలుస్తున్నది.

నౌకల పోటీకి సంబంధించిన కోవెస్ వారోత్సవం తాలూకు నాలుగో రోజు ఆగస్టు 4 వ తేదీన కోవెస్‌లో (ఇంగ్లండ్) ఆసీ యువరాణి, ఆమె తండ్రి ఫిలిప్ రాకుమారునితో రాచనౌక 'బ్లడ్‌హౌండ్'పై నిలబడిఉన్న దృశ్యం. —యు. పి. ఐ.]

రాజధాని వార్తలు

సైన్సుకాలేజి విద్యార్థి సమాఖ్యల కార్యవర్గాలు

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9: సిటీ సైన్సు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జి. గోపాలకృష్ణ పర్యవేక్షణలో ఆగస్టు 6వ తేదీన కళాశాల ఆవరణలో వివిధ విద్యార్థి సమాఖ్యల కార్య నిర్వాహకుల ఎన్నికలు జరిగాయి.

1964—65 సంవత్సరానికి అయా సమాఖ్యలకు దిగువ ఉదహరింప బడిన వారు కార్య నిర్వాహకులుగా ఎన్నికైనారు.

విద్యార్థుల ప్రధాన సమాఖ్య: అధ్యక్షుడు: శ్రీ వం. మోహనరెడ్డి, బి. ఎస్‌సి రెండవ సంవత్సరం, సలహాదారు: శ్రీ కె. కృష్ణమూర్తి: ఇంగ్లీష్ లెక్చరర్, సైన్సు అసోసియేషన్, అధ్యక్షుడు: ఆర్. నారాయణరెడ్డి బి. ఎస్. సి ఫైనల్, ఎస్. ఆర్. కృష్ణమూర్తి బి. ఎస్. సి. రెండవ సంవత్సరం ప్రధాన కార్యదర్శి: ఎస్. గోపాలరావు, పి. యు. సి. తరగతి, సంయుక్త కార్యదర్శి: వి. శేషాద్రి బి. ఎస్. సి. రెండవ సంవత్సరం, సలహాదారు: శ్రీ బి. నరసింహారావు—బోటన్ శాఖాధిపతి, తెలుగు సమాఖ్య: అధ్యక్షుడు: నరహరి బి. ఎస్. సి. ఫైనల్, ఉపాధ్యక్షుడు: ఎల్. కె. వెంకట రామారావు బి. ఎస్. సి. రెండవ సంవత్సరం, ప్రధాన కార్యదర్శి: వి. నరహరిరావు బి. ఎస్. సి. రెండవ సంవత్సరం, సంయుక్త కార్యదర్శి: రాఘవేంద్రరావు బి. ఎస్. సి. ఫైనల్, సలహాదారు: శ్రీ ఎం. చంద్రశేఖరరెడ్డి— తెలుగు లెక్చరర్.

* * *

హైదరాబాదు ఆగస్టు 11: చిత్తూరులోని అస్పత్రి వర్కునవున్న ప్రాంతంలో పట్టణ విస్తరణకు సంబంధించిన పథకం సమర్పించేందుకు పురపాలకులకు వచ్చేకూర్చి ఆధరువరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

* * *

మంచిర్యాల సిమెంటు కార్మికులు తమ కోర్కెలు నెరవేరకపోతే ఈనెల 25 నుంచి సమ్మెచేయాలని ఇటీవలజరిగిన సమావేశంలో తీర్మానించారు, ఇది జాతీయ కార్మిక కాంగ్రెసు అనుబంధసంఘం ఉత్పత్తి బోనసు, షైట్‌పిఫ్ట్ అలవెన్సు, డ్యూటీ అలవెన్సు, మొదలైనవి పరికోరికలు,

* * *

రాజమండ్రి ప్రభుత్వ పింగాణీ పరిశ్రమ కేంద్రం కార్మికు లగాడా గుంటూరు లేబరు కోర్టుకు నివేదించబడింది. 6 గురు కార్మికుల బర్తరఫ్‌ని ఈ తగాదావచ్చింది.

* * *

ప్రస్తుతం ఇంగ్లండ్‌లో వుంటున్న భారతీయ విద్యావేత్త కుమారి ఆనా నారమల్ (హైదరాబాదు) స్టాక్‌హోంలో ఈనెల 10 నుంచి 20 వరకు జరుగుతున్న బాలల విద్యావిషయిక అంతర్జాతీయ సమావేశానికి బ్రిటిష్ ప్రతినిధిగా నియమించబడింది.

* * *

విశాఖపేట ట్రస్టీలబోర్డులో కార్మిక ప్రతినిధులుగా శ్రీ నుజివాళ్లయ్యనాయుడు, శ్రీ బి. జి. ఎం. ఏ. నరసింగరావులను కేంద్ర ప్రభుత్వం నియమించింది.

* * *

చతుర్థపథకాలలో పట్టణ అభివృద్ధికి నాను రు. 84 లక్షల ఋణాన్ని సాంకోల్లు పురపాలకులు అర్థించారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాదు, ఆగస్టు 11: గవర్నరు ఉదయం సనత్‌నగర్‌లో అస్బెస్టస్ సీమెంటు ప్రొడక్ట్స్ లిమిటెడ్‌ను చూచారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కాకినాడ, కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి శ్రీ మతి తాడేపల్లిని కలుసుకున్నారు.

పురుషులతోపాటు స్త్రీలు గూడా విద్యనేర్వాలి

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 8: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాఖామాత్యులు శ్రీ సి.వి. నరసింహారావు నిన్న పాయంత్రం నారాయణగూడా బాలికల బహుళార్థ సాధక హయర్ సెకండరీ పాఠశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవ సభ సమయమేస్తూ స్త్రీలకు విద్య చాల ముఖ్యమైందని, సమాజము బాగుపడటానికి పురుషులతో పాటు స్త్రీలుగూడా బాగా చదువుకోవలసి వున్నదని హితవు ఇచ్చారు. శ్రీ బూర్గుల రామకృష్ణారావు సమావేశానికి అధ్యక్షత వహించారు. విద్యార్థి నిసంఘ ఉపాధ్యక్షురాలుకుమారి యం. యశోద సదస్యులకు స్వాగతము ఇచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డి. కమ్మారి ప్రసాద్ నలుగురు బాలికలతో 1928 లో శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రభృతులతో ప్రారంభించిన ఈ సంస్థలిప్పుడు 2400 మంది విద్యార్థినులు వున్నారని, 95 మంది ఉపాధ్యాయినులు వున్నారని, గత ఏడాది సూటికి 88 మంది ప్రభుత్వ పరీక్షలలో ఉత్తీర్ణులైనారని, పేదపిల్లలకు సహాయం చేయడానికి పిల్లలే ఒక నిధినిగూడా ప్రారంభించారని, ఈ పాఠశాలలో విద్యార్థినుల విజ్ఞాన వికాసాలకు బహుళ వ్యాసంగములు ఏర్పాటు చేయబడినవని చెప్పారు.

కుమారి కె. కల్పలత గతసంవత్సర నివేదికను సమర్పించారు. ఈ ఏడాది ఎన్నికైన విద్యార్థి సంఘ కార్యవర్గాన్ని కుమారి పి. అరుణకుమారి పరిచయముచేశారు. అనంతరము విజ్ఞాన వికాసాభివృద్ధికి పాటుపడతామని విద్యార్థిసంఘ కార్యవర్గ సభ్యులు ప్రమాణాలు స్వీకరించారు. ఈ సంవత్సర కార్యక్రమాన్ని గూర్చి కుమారి బి. ఉమ సంఘకార్యదర్శి వివరించారు.

మంత్రి శ్రీ సి. వి. నరసింహారావు పాఠశాలల్లో జరుగుతున్న కృషిని బహుధా ప్రశంసిస్తూ ఈ పాఠశాల దినదినాభివృద్ధి అవుతూ ఇతోధికముగా వర్ధిల్లాలనే ఆశను వెల్లడించారు. హెచ్. ఎస్. సి. వరకు ఆడపిల్లలకు సదుపు ఉచితముగా ప్రభుత్వము ఏర్పాటుచేసిన సౌకర్యాన్ని బాలికలు చక్కగా వినియోగించుకోవాలని చెప్పారు.

శ్రీ బూర్గుల రామకృష్ణారావు తమకు సంబంధమున్న ఈ విద్యాసంస్థ వర్ధిల్లుతూ వుండడము సంతోషకరమని అన్నారు.

పోటీలలో నెగ్గినవారికి బహుమతులు ఇచ్చిన సాంస్కృతిక కార్యక్రమంలో సమావేశం ముగిసింది.

ఎగ్జిబిషన్ సంఘం ఉపసంఘాల కన్వీనర్లు

హైదరాబాద్, ఆగస్టు 9: నిన్న అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షతన ఎగ్జిబిషన్ సంఘం లాలూకు యాజమాన్య వర్గం సమావేశమైంది. 25వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము (రజతోత్సవ సంవత్సరం)కు సంబంధించిన విషయాలను వారు చర్చించారు. సలహా సంఘం ఏర్పాటు చేయబడింది. దానికి తోడు ఉప సంఘాలకు ఈ దిగువ సభ్యులను ఎన్నుకున్నారు.

వారు శ్రీయుతులు అబ్దుల్ జబ్బార్ ఫరూకీ, భగవాన్‌సింగ్, రందీర్ సింగ్, కృష్ణమూర్తి, డాక్టర్ నిజాం అహ్మద్, పి. నరసయ్య, మోహన్‌రెడ్డి, భవానీరావు, పోనురాజు, బి. జయసేన, రాజన్‌రెడ్డి, డాక్టర్ ఎం. అబ్దుల్ సలాం, ఎం. నరసింగారావు, కె. వి. సుదర్శన్, డాక్టర్ అన్సారుద్దీన్ మహమ్మద్, వాసీద్ పాషా, చంబూలాల్ దాఘేజీ, బిల్డింగ్, పురుషోత్తంరావు, మిస్ నరోటమ్ సింగ్, ఎస్. చెన్నారెడ్డి, చెల్లప్ప, వి. దయాకర్ శాస్త్రి, మహమ్మద్. కాశనుల్లాఖాన్, ఏ. రంగారావు, శేషాచారి, నసూర్ అహ్మద్, కాసర్‌రెడ్డి, రాజాత్రిజక్‌రాజు మహదూర్ అన్వర్ మహమ్మద్.

పత్రికలలో వార్తలపై దోర్జీ ఖండన

కలకత్తా, ఆగస్టు 11: విదేశాలతో భూటాన్ ఇక సూటిసంబంధాలు పెట్టుకుంటుందని తాను చెప్పినట్లు కొన్ని పత్రికలలో పడిన వార్తలను భూటాన్ తాత్కాలిక ప్రధాని శ్రీ లెన్‌దూప్ దోర్జీ ఖండించారు.

"విదేశాలతో 'భూటాన్ సూటియైన ప్రత్యక్షమైన సంబంధాలను పెట్టుకోడం అనే సమస్యేలేదు" అని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: భారత ప్రధానమంత్రితోను, విదేశాంగ మంత్రితోను, విదేశాంగశాఖ ఉన్నతోద్యోగులతోను ఫలప్రదమైన సంభాషణలు ముగించుకొని నేను ఇటీవే తిరిగిపోతున్నాను"

"1949 లో భారతదేశం, భూటాన్‌ల మధ్య ఒకసంధి జరిగింది. ఆసంధి భూటాన్ గౌరవిస్తుంది. పాలిస్తుంది. దాన్ని అంటిపెట్టుకొని వుంటుంది."

ఉత్తర వియత్నాంకు చైనా జెట్ ఫైటర్ల ఆగమనం

అమెరికా రక్షణశాఖ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 11: ఉత్తర వియత్నాంకు అనేక చైనా జెట్ ఫైటర్లు వచ్చినట్టు నేడు అమెరికా రక్షణశాఖ ప్రకటించింది.

ప్రెంచి విదేశాంగ రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్నామరా, పెకింగ్ ఉత్తర వియత్నాంకు విమానాలను సంపదప్పుడని పూహించారు, ఆ విషయాన్ని స్ఫురణకు తెచ్చుకుంటూ ప్రజా వ్యవహారాల రక్షణ జనరలుమంత్రి శ్రీ ఆర్థర్ సిల్వెస్టర్ ఇప్పుడు ఉత్తర వియత్నాంలో అనేక కమ్యూనిస్టు చైనా మిగ్ 15 విమానాలు, మిగ్ 17 విమానాలు ప్రవేశించిన సూచనలు కనబడుతున్నాయని ప్రకటించారు.

హనాయ్ ప్రాంతంలో విమానాశ్రయంలో విమానాలు నడిచివెళ్ళే బాటలను విస్తరించటంవంటి ఏర్పాట్లు జరుగుతున్నందున ఈ విధంగా జరుగుతుందని కొంతకాలంగా అనుకుంటున్న విషయమే.

ఈజెట్లు పైలెటు, చైనీయులే అయి ఉండవచ్చునని శ్రీ సిల్వెస్టర్ తెల్పారు. ఈ విమానాలు దక్షిణవియత్నాం సరిహద్దుమీదుగా ప్రయాణం చేసిన నిదర్శనమేమీ లేదని ఆయన చెప్పారు. ఈ కొత్తజెట్ విమానాలను ఎదుర్కోవటానికి అమెరికా నౌకాబలం విమానాలను పంపించారేమో అనుకు తెలియదని, ఆ ప్రాంతంలో ఇంక మరికొన్ని అమెరికా విమానాలను మోహరించవలసిన పనిలేదని ఆయన తెల్పారు,

కమ్యూనిస్టు ఎం. పి.లు శ్రీ భూపేశ్ గుప్తా, శ్రీ ఎం. ఎస్. గోవిందన్‌నాయర్ నేడు న్యూఢిల్లీలో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌కు కలుసుకుని ఆయన వియత్నాం పై ప్రస్తావ సమస్యలనుగూర్చి, కామన్వెల్తు ప్రధానుల సమావేశపు ప్రకటనను గూర్చి చర్చించారు.

టాంకిన్ సింధుశాఖలో ఏర్పడిన పరిస్థితిని గూర్చి బహిరంగంగా ఆందోళన వెలిబుచ్చిన మొదటిదేశం భారతదేశమని శ్రీ స్వరణ్ సింగ్ విలేకరులకు తెలియచేశారు. పై ప్రస్తావ నివయంలో భారత ప్రభుత్వం టర్కీ విమాన దాడులను నిరసిస్తున్నదని మంత్రి తెల్పారు. కామన్వెల్తు ప్రధానుల సభ నివయమై పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తామని మంత్రి చెప్పారు.

వియత్నాం పరిస్థితిపై కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. వి. డాంగే జారీచేసిన ప్రకటనప్రతిని శ్రీ స్వరణ్‌సింగ్‌కు సమర్పించినట్టు శ్రీ గుప్తా తెలియ చేశారు.

నదీజలాల్లో వాటా తగ్గించే వీలులేదు

పబ్లిక్ వర్క్సుమంత్రి అభిప్రాయం

హైదరాబాద్, ఆగస్టు 11: ఈ నెల 19 న ఢిల్లీలో ఆంధ్ర—మైసూర్, మహారాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రులు, నీటి పారుదలశాఖామంత్రుల సమావేశమునకు తాము హాజరు అవుతున్నామని, ఆంధ్రకువచ్చే నీటా ఇప్పుడున్న 800 యూనిట్లకన్న తగ్గించడానికి ఆవకాశము వుందని, ఇప్పుడు తీసుకున్న ప్రాజెక్టులు పూర్తిగావడానికి 750 యూనిట్లు అవసరమని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

ఢిల్లీలో జరిగే ఇష్టగోష్ఠి సమావేశమన్నారు. నదీజలాలు పన్నిరు దిశకు మళ్ళించడము విషయమై చర్చలు జరుగవచ్చునని అనుకుంటున్నామన్నారు.

గోదావరికి వరదలు

నీటిమట్టం ఇంకా పెరిగేసూచన

రాజమండ్రి, ఆగస్టు 11: గోదావరికి వరదలు వచ్చాయి. ధవళేశ్వరమువద్ద ఆనకట్టపై నీటిమట్టము 81 అడుగులు చేరుకున్నది. గోదావరి రైల్వేబ్రిడ్జివద్ద నీటిమట్టము 54 అడుగులు. ఇది ప్రమాదస్థాయికి (65 అడుగులకు) 11 అడుగులు తక్కువ.

దొడవరి నీటిమట్టము ఇంకా పెరుగవచ్చని అధికారవర్గాలవారు చెబుతున్నారు. ధవళేశ్వరము వద్దనున్న ఫ్లడ్ కన్ట్రోలుకు మొదటిసారిగా వరద హెచ్చరికను జారీచేశారు.

"ఒకే రాగం—స్పష్టంగా, ఏ లోపం లేకుండా స్వచ్ఛందమైనది సాధించుటకు ఓ జీవితం ధారపోయాలి. గాయక కళాకారుల యీ పరిస్థితి ఫిలిప్స్ వారికి బాగా తెలుసును....వారి రేడియోలను విన్నప్పుడల్లా యిదే స్ఫురణకు వస్తుంది."

పండిత్ రవి శంకర్

సితార్ వాయిద్యంలో ప్రపంచప్రఖ్యాతి బడసినవారు. తమ కచ్చేరీలలో కర్నాటక బాణీలనుకూడా వాయించారు. భారతీయ సంగీతాన్నికూడా అక్కడి స్థాయిలో చేర్చి వాయించుటకు గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

ఫిలిప్స్ ప్రపంచ ప్రఖ్యాతిబడసినది. ఫిలిప్స్ నమ్మకమైనది. భారతదేశంలో ఫిలిప్స్ మాత్రమే వీటిని నివేదించ గలుగుతున్నారు: ■ విశిష్టమైన 'నోవోసోనిక్' లక్షణాలు ■ ఆధునిక 'లో-లైన్' డిజైన్ ■ దేశమంతటా ఎక్కడి కక్కడ ప్రత్యేక డీలర్లు ఫిలిప్స్ ఫ్యాక్టరీలలో ప్రత్యేక శిక్షణ పొందినందున నమ్మకంగా, జాగ్రత్తగా మరమ్మత్తుచేసి మీకు తోడ్పడుతారు.

ఫిలిప్స్
నోవోసోనిక్
రేడియో
విశిష్టమైన రకము ★ అనేక సమూహాలు

PHILIPS

JWTPHR 1669

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్‌వల్ల ఆరోగ్యము కలుగును

ఫోస్‌ఫోమిన్‌లో విటమిన్ బి కాంప్లెక్స్ మరియు అనేక గ్లయిసరో ఫాస్ఫేటులు గలవు...అవి మీ కుటుంబమును దారుఢ్యముగా, సరదాగా, ఆరోగ్యముగా సుంచును. ఇంట్లో ఫోస్‌ఫోమిన్‌తో. అలసట, ఆయాసము ఇంక ఎంతమాత్రమూ వుండవు. ఫోస్‌ఫోమిన్ శక్తి నిచ్చును. ఆకలిని అధికము చేయును. సహనశక్తిని పెంపొందించును. మరియు శరీరముయొక్క నిరోధక శక్తిని ఎక్కువ చేయును. కుటుంబములో అంతా ఫోస్‌ఫోమిన్‌లో ఆరోగ్యమును పొందుదురు — అది ఆకుపచ్చ పండు రుచిగల విటమిన్ టానిక్

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ షష్ఠి 1964 సం॥ ఆగస్టు 13 గురువారం
సూ॥ షష్ఠి సా. 6-23; చిత్రా ప. 1-4; వర్జ్యం సా. 7-7 ల 8 51 కు.
శు॥ సప్తమి ఆగస్టు 14 శుక్రవారం
శు॥ సప్తమి సా. 7-51; స్వాతి ప. 3-1; వర్జ్యం రా. 9-13 ల 10-59 కు.

ఆంధ్రపత్రిక
ఒరులేయవి యొనరించిన
పరవరి యుపకారము తన మనంబునొగ దా
నొరులకు నవి సేయుటకుని
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)
శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ షష్ఠి
గురువారం

గోదావరి బరాజ్

కృష్ణానదిమీద కట్టించినట్లే, గోదావరి నదిమీదకూడా ఒక బరాజ్ కట్టించాలనే విషయం చాలాకాలంగా ప్రభుత్వాలోచనలో నలుగుతోంది. ఇదివరలో ధవళేశ్వరం ఆనకట్టపై తెలుపుల ఎత్తు 3 అడుగులనుంచి 6అడుగులకు పెంచాలని రైతులు కోరినప్పుడు, తెలుపుల ఎత్తు పెంచి లాభంలేదని, ఎత్తు పెంచితే ఆనకట్ట నిలవడంకష్టమని, బరాజ్ నిర్మాణం ఒక్కటే ఇందుకు మార్గమని, త్వరలో ఈపని చేపట్టగలమని ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. చెప్పిఉన్నారు. ఈ మాట చెప్పి ఇప్పటి కప్పుడే రెండున్నర సంవత్సరాలైంది. నిరుడు శాసనసభలో ఈ ప్రస్తావ రాగా ధవళేశ్వరంవద్ద బరాజ్ నిర్మాణంగురించి అంచనాలు తయారుచేసి త్వరగా అందచేయవలసిందిగా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించినట్లుకూడా ఆయన చెప్పారు. ఆ నివేదిక ఏమైందో కాని ప్రభుత్వం మాత్రం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని స్పష్టమైంది. ఈ వేసవిలో ధవళేశ్వరం ఆనకట్టకు ఒకవైపు పునాది బయటపడిందని చెబుతూ నే బరాజ్ విషయమై నిర్ణయానికి వచ్చే వేసవివరకూ శ్రీ ఎ. సి. గడువుపెట్టారు. బహుశః వచ్చే వేసవికి ఆనకట్ట పునాది పూర్తిగా బయటపడితేగాని ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేదేమో తెలియదు.

ఇదివరలో కృష్ణ ఆనకట్ట విషయంలో మనకు కావలసినంత అనుభవం కలిగింది. కృష్ణానది అనకట్టఒకవైపుపూర్తిగా కొట్టుకుపోయి, మొత్తం డెల్టా ప్రమాదస్థితిలోపడ్డప్పుడు, ఆనకట్ట మరమ్మతులో కొందరు ప్రసిద్ధ ఇంజనీర్లు ప్రాణాలుకోల్పోయినప్పుడు గాని ప్రభుత్వానికి వేడిపుట్టలేదు. ప్రభుత్వమేదైనా గుణపాఠం నేర్చుకునివుంటే, గోదావరి ఆనకట్ట విషయంలో మళ్ళీ అటువంటి తప్పిదాన్ని చేయకుండా ఉండాలి. గోదావరిపై ఆనకట్ట నిర్మించి వందఏళ్లు దాటిపోయింది. సర్ ఆర్థర్ కాటన్ ఈ ఆనకట్ట నిర్మించినప్పుడు ఇది వందఏళ్లుమాత్రం ఉండగలదని అంచనావేశారు; అంటే ఆయన అంచనాప్రకారం దీని ఆయుష్కాలం చెల్లి ఒక పుష్కరం అయింది. ఆనకట్టకు అక్కడక్కడా గుంటలు పడ్డాయని, ఈసంగతి పరిశీలించే ఒక ప్రవీణ సంఘాన్ని నియమించదలచామని ఈ మధ్యనే కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. ఎల్. రావు చెప్పారు. రాష్ట్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. కూడా ఆనకట్ట దెబ్బ తిన్నదని ఇనుపకడ్డీలుకేసి బోటీ పెట్టిగామని చెప్పారు. ఇంకా ఈ పరిస్థితిలో ఏవో పైపై మరమ్మతులు చేస్తే ఆనకట్ట నిలుస్తుందనుకోవడం భ్రమను, ఆనకట్ట పూర్తిగా దెబ్బతినిపోతే, లక్షలాది ఎకరాలు ఊసర క్షేత్రాలుగామారి ఉభయ గోదావరి మండలాలు నుర్రీ కిరవు కాటకాలకు గురియౌతుంది; ఒక్క గోదావరి నుంచిలక్షి కాదు, ఆంధ్రప్రదేశ్ యూనిత్తు దెబ్బతినిపోతుంది.

ఈ ఘోర ప్రమాదాన్ని నివారించాలంటే, ఆట్టకాలం నిలవని ఆనకట్టను నమ్ముకోకుండా, గోదావరిపై బరాజ్ నిర్మించడం ఒక్కటే మార్గం. బరాజ్ నిర్మాణంవల్ల, ఇప్పటికే అతిగా విస్తరించిన ఆయకట్టుకు పుష్కలంగా నీరు లభ్యమవుతుంది గాక, దాన్నావిస్తీర్ణం మరో 2 లక్షల ఎకరాలకు పెరిగే వీలుంటుంది. బరాజ్ నిర్మాణానికి కావలసిన డబ్బు విషయంలో కూడా అట్టే ఇబ్బంది ఉండదు. లోగడ ఆనకట్ట తెలుపులఎత్తు పెంచడానికి రైతులు ఎకరానికి తలా 10, 20, ఇవ్వడానికి ముందుకువచ్చారు. ఆ రకంగా బరాజ్‌కు 2, 3 కోట్లు లభ్యం కావచ్చు. అలా కాకపోయినా, బరాజ్ కూడా కొత్త నిర్మాణమే గనుక దానివల్ల రైతులు ఇప్పటికన్నా ఎక్కువ నీటిని వీలుంటుంది గనుకు తగినట్లుగా అభివృద్ధి పన్ను విధించి ముందే వసూలు చేయవచ్చు. పైపెచ్చు నాగార్జునసాగర్ వంటి బృహత్పథకాన్ని కేంద్రం తీసుకోదలచడంచేత, రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా 10 కోట్లు వడ్డీ 2, 3 కోట్లు ఖర్చులో కలిసి వస్తుంది. అలా మిగిలేడబ్బులో కొంత దీనికి వినియోగించడానికి వీలుంటుంది.

ఇది కొన్ని సంవత్సరాలు సాగే నిర్మాణం గాబట్టి, ఆనకట్ట పూర్తిగా శిథిలం కాకమునుపే ప్రభుత్వం మేలుకుని ఒక నిర్ణయానికివచ్చి కేంద్రం ఆమోదంపొందాలి బరాజ్ విషయంలో తాత్సారం చేస్తే దేశపుభిరోవృద్ధికే దెబ్బ తగులుతుంది; డబ్బున్నా లేకపోయినా పనిప్రారంభించాలి. అని ఇటీవల డా. కె. ఎల్. రావు చేసిన హెచ్చరికను కేంద్ర ప్రభుత్వ అనుకూల్యానికి నిదర్శనంగా గ్రహించి, రాష్ట్రప్రభుత్వం ఇతోధిక శ్రద్ధ వహించగలదని ఆశిస్తున్నాం.

శ్రీ శాస్త్రి ఇంగ్లండ్ పర్యటన
ప్రధానమంత్రికి సర్ అలెక్ లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: సిరిసన్నదు ఇంగ్లండ్ రావచ్చునని సూచిస్తూ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ అలెక్‌డగ్లస్ హ్యూమ్ లేఖవ్రాసినట్లు అధికారరీత్యా తెలియవచ్చింది.

లండన్‌లో జరిగిన కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో శ్రీ శాస్త్రిని కలుసుకోవాలని ఎంతో ఆసక్తితో నిరీక్షిస్తూన్నట్లు వచ్చినవి. ఆయన వర్షపాత రద్దుఅయినట్లు తెలిసినప్పుడు తీవ్ర ఆశాభంగం పొందినట్లు శ్రీ హ్యూమ్ ఆ లేఖలో పేర్కొన్నారు.

లాహోరులోని విమానం : మలేసియా దర్యాప్తు

క్వాలాలంపూర్, ఆగస్టు 11: పాకిస్తాన్ పైటర్లు లాహోరులో దించిన మలేసియా సంస్థ 'విమానం' ఇరాన్‌లో సర్వేజరిపిన ఉన్న ఛార్టర్ విమానం అని భావించబడుతున్నదని మలేసియా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు.

ప్రభుత్వం ఇంకా దర్యాప్తులు జరుపుతున్నదని ఆయన చెప్పారు.

హైదరాబాద్, ఆగస్టు 12: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 15న స్టాన్లీ బాలికోన్నత పాఠశాలలో భారత్ స్కౌట్లు, గైడ్సు ఏర్పాటుచేసిన పతాకావిష్కరణ పుష్పవానికి, నెహ్రూ స్మారకసభకు అధ్యక్షత వహిస్తారు.

ప్రదర్శనల విరమణకు ఉద్యోగసమాఖ్యనిర్ణయం

సిబ్బంది ప్రతినిధులతో చర్చలకు ప్రధానమంత్రి అంగీకరించిన ఫలితం

న్యూఢిల్లీ, ఆగస్టు 12: ఆగస్టు 12 న దేశవ్యాప్తంగా జరుపదలచిన మూకిడిఉమ్మడి ప్రదర్శనలను, ప్రధానమంత్రికి ముఖ్యమంత్రులకు, డిప్యూటీ కమీషనర్లకు ఉమ్మడి రాయబారాలలో వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాన్ని విరమించాలని కేంద్ర ప్రభుత్వోద్యోగుల యూనియన్ సమాఖ్య కార్యదర్శివర్గం క్రిందటిరాత్రి నిర్ణయించింది.

సమ్మెలలో పాల్గొనే ఉద్యోగులపై చర్య తీసుకోనబడుతుందని హెచ్చరిస్తూ కేంద్రప్రభుత్వం నిన్న ఒక ప్రకటన చేసింది.

సమ్మె చేయటంగాని, విధినుంచి మానుకొని ఉండటానికి నిమిత్తం ఆలోచనలోనే వర్యలు గాని అవిరోధతగా పరిగణించటంవల్ల ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

ధరల పెరుగుదల విషయంలోను హెచ్చు కరువుభత్యం మంజూరు అయ్యేటట్లు మాట్లాడటంలోను తమ భావాలను బహిర్గత పరచుతూనే కేంద్రప్రభుత్వం తాలూకు కొన్ని వర్గాల ఉద్యోగులు, సమ్మెలను గురించి ఆలోచిస్తున్నట్లు ప్రభుత్వం దృష్టిలో పెట్టినందువల్ల ఈ నిర్ణయం చేయబడ్డది.

కేంద్ర మంత్రిమండలి సభ్యులు ఎమర్జెన్సీ సమిటి నిన్న యిచ్చిన పరిపాలన సమావేశంలో ఈ విషయాన్ని గురించి పరిశీలించినట్లు తెలుస్తున్నది. దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో మాట్లాడుతూ, కొందరు పైస్థాయిలో వర్గాలవారు స్వార్థంకోసం ప్రభుత్వోద్యోగులను ఉపయోగించుకోవాలని యత్నిస్తున్నారు తీరును ఖండించారు. వారి చేతుల్లో చిక్కకుండా జాగ్రత్తపడవలసిదిగా ప్రభుత్వోద్యోగులను మంత్రి హెచ్చరించారు.

ఈ సందర్భములో జారిచేయబడిన అధికార ప్రకటనలో ఈ విధంగాఉంది. ధరలు పెరగటాన్నిగురించి జీవనభృతికింద హెచ్చు మూల్యాన్ని రాబట్టటాన్నిగురించి రమభావాలను అభివ్యక్తం చేయటానికి కేంద్రప్రభుత్వోద్యోగులోన్ని కొన్ని వర్గాలవారు వివిధ రకాల ప్రదర్శనలను జరపాలని ఆలోచిస్తున్నవార్తలు ప్రభుత్వందృష్టికి తేబడ్డాయి. కరువుభత్యాన్ని గురించి పరిశీలించేసమిత్రం స్వతంత్రమైన ఒక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం యిటీవల నిర్ణయించింది. ఈ దృష్ట్యా, కేంద్రప్రభుత్వ ఉద్యోగులు యీ సంఘం నివేదికలు అందేదాకా వేచి ఉండటం ఉచితంగా ఉంటుంది."

"ప్రదర్శనను నిర్వహించటానికి ఎవరితోనైనా కలవటం ప్రభుత్వోద్యోగుల నడవడి నియమాలకు విరుద్ధమనే విషయాన్ని ఉద్యోగులు గమనించాలి. గుర్తించబడిన సంఘాలు, కేంద్రప్రభుత్వోద్యోగుల యూనియన్లు, ప్రభుత్వోద్యోగులు, ప్రదర్శనలలో పాల్గొనకుండా తరచు వలుకుబడిని ఉపయోగించగలనిగా ప్రభుత్వం ఆశిస్తున్నది.

"ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టటానికి కొన్ని పైస్థాయిలవారు వర్గాలవారు ప్రభుత్వోద్యోగులను ఉపయోగించుకుంటున్నారుకు దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా, పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ సభ్యులగోష్ఠిలో మాట్లాడుతూ విచారం ప్రకటించారు. వారి ఎత్తులకులోనుకుండా ప్రభుత్వ సిబ్బంది జాగ్రత్తగా ఉండాలి. తమ ఇబ్బందులను విరమించుకోటానికి ఉద్యోగులకు స్వయం మార్గాలు కల్పించబడి ఉన్నాయి. అలాంటప్పుడు బహిరంగ ఆందోళనలో వారు పాల్గొనాలి: అని అడుగు ప్రశ్నించారు. అది సంచితర్తకాదు. ప్రభుత్వం అందుకు అనుమతించదు.

ప్రదర్శనల ఆలోచనకు స్వస్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 11: దేశవ్యాప్తంగా రేపు మూకిడి ఉమ్మడి ప్రదర్శనలు జరపాలని, ప్రధానమంత్రికి ముఖ్యమంత్రులకు, డిప్యూటీ కమిషనర్లకు ఉమ్మడి రాయబారాల్లో వినతిపత్రాలు సమర్పించాలని తీర్మానించిన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వోద్యోగుల యూనియన్ సమాఖ్య కార్యదర్శివర్గం విరమించింది.

రోజురోజుకు పెరిగిపోతున్న జీవనవ్యయాన్ని తట్టుకోవటంలో తమ కోర్కెను బలంగా వ్యక్తంచేయటానికి ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నివాసం ఎదుట రేపు ప్రదర్శనలు జరపాలని యూనియన్ సమాఖ్య యింటర్ సమ్ముదు ఆలోచించింది.

సమాఖ్య ప్రతినిధులను కలుసుకొని వారి కోర్కెలనుగురించి చర్చించేందుకు శ్రీ శాస్త్రి అంగీకరించటం చేత, యిప్పటి కార్యక్రమాన్ని విరమించాలని నిర్ణయించబడ్డది.

సమాఖ్య ప్రతినిధులతో చర్చలకు శ్రీ శాస్త్రి సుముఖంగా ఉన్న విషయాన్ని దేశీయాంగమంత్రి శ్రీ నందా లూసాయంత్రం, కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యన్‌కు, తంతి, తపాలా ఉద్యోగుల సమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులుకు తెలియబరచారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులు రేపు ఆగస్టు 12 న శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని అట కోర్కెలను పరుగునా పేర్కొంటూ ఒక వినతిపత్రాన్ని సమర్పిస్తారని భావించబడుతున్నది.

శ్రీ శాస్త్రి చేసిన యీ సూచనలన్నిట్నీ సమాఖ్య తరపున కేంద్రప్రభుత్వోద్యోగుల ప్రతినిధులు, రాతి సమావేశమైన ప్రధానమంత్రితోను, దేశీయాంగమంత్రితోను రాయబారాలు జరపాలని నిర్ణయించటమ్ శ్రీ మధుసూదన్ చెప్పారు.

దీనిపట్టి అసమ్మతి ప్రదర్శనలను, ఉమ్మడి రాయబారాల కార్యక్రమాన్ని యిప్పుడు నభలుగా మారుచేయటం జరిగిందన్నారు. ఈ సభలు దేశవ్యాప్తంగా జరుగుతాయి.

శ్రీ మధుసూదన్, శ్రీ ఆంజనేయులు నేడు శ్రీ నందను కలుసుకొని కేంద్రప్రభుత్వోద్యోగుల కోర్కెలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

సమాఖ్య కోరుతున్న కోర్కెలు యీ విధంగా ఉన్నాయి: ధరల పెరుగుదలను అరికట్టటం, జీవనవ్యయంలో కరువుభత్యాన్ని సరిపెట్టటం, లాభాలికంగా రు 10 సంపటం, కరువుభత్యం వ్యవహారాన్ని పరిష్కరించటానికి ఒక 'అర్బిట్రేటరీ బోర్డు'ను నియమించటం (కరువుభత్యాన్ని నిర్ణయించే సూత్రాన్ని సవరించటం, జీవనవ్యయసూచీని సరిదిద్దటంతోసహా.)

పరిస్థితి మరింతవేసే నిమిత్తం సమాఖ్య కార్యవర్గం తిరిగి ఒకవారంలోపల్లో సమావేశమవుతుంది.

శ్రీనగర్, ఆగస్టు 11: ఇక్కడికి 52 మైళ్ల దూరంలోవున్న పూల్వామా గ్రామంలో పట్టిదిబ్బలు కూలి నిన్నటిరోజున ముగ్గురు స్త్రీలు ప్రాణాలతోనే భూస్మాధి అయిపోయారు.

తర్వాత కొంత మంది గ్రామస్థులు ఆ గోతిని త్రవ్వి వారి శవాలను బయటికి తీశారు.

జీవధాతువు లక్షణాలు

శ్రీ అమలేందు దాస్‌గుప్తా

ఏదన్నవస్తువో ప్రాణమున్నదో, మిగిలినదో లేదో సాధారణ వ్యక్తులు తెలుసుకోగలిగే గట్టి పద్ధతులతో జీవాణు శాస్త్రవేత్తలు చెప్పలేరు. ఇటీవల అంటార్కిటికా నుండి వచ్చిన వార్త వారి అభిప్రాయానికి తగినంత కారణ మున్నదని నిరూపిస్తున్నది. ప్రాణం ఉన్నదని నిరూపణ, అనేటటువంటి పదార్థం నుండి 'జీవ రేణువులు' ఉద్భవిస్తున్నట్లు ఈ వార్త తెలిపింది.

డాక్టర్ కృష్ణమూర్తి (అలహాబాదు విశ్వవిద్యాలయం) ప్రొఫెసరు ఓ. ఎన్. పెర్రీ (సైనిటాల్) లనే ఇద్దరు భారత శాస్త్రజ్ఞులు ప్రయోగాలు చేస్తున్న సందర్భంలో ఈ విచిత్ర సంఘటన జరుగుతోంది. వారు సిలికేట్ యూనిట్, బంకమట్టిలో ఉన్న ఇనుము లేక మెటిబ్డినం కలిసి ఉన్న మిశ్రమాలను తీసుకుని వాటిలో ఉన్న సూక్ష్మ జీవుల నన్నిటిని నశింప చేశారు. తర్వాత వాటిపై మెలుతురుగల ప్రసరింప చేశారు. (ఒకపదార్థం బంక రూపంలో ఉన్నప్పుడు దానిలోని రంధ్రాలు సమాంతాలు పెద్దవైన రేణువులుగా కూడి ఉంటాయి.) సూక్ష్మజీవులను నశింప చేసినప్పటికీ ఆ మిశ్రమాలపై సూర్యరశ్మి కాని అల్ట్రా వైలెట్ కాంతిని కాని ప్రసరింప చేసినప్పుడు వాటిలో ప్రాణం ఉన్న కొన్ని లక్షణాలతో కణాలు వంటి అనేక అతిసూక్ష్మ వస్తువులు కనబడ్డాయి.

ఈ విషయాన్ని బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎం. హెచ్. (ఫ్రిస్) భృగుకూడాలు. ఈ అతి సూక్ష్మ వస్తువులు పదార్థంలోకు జీవ కణాలకున్న అనేక లక్షణాలున్నాయని ఆయన అన్నారు. భూమిలో జీవకణాలు జీవ శాస్త్ర శకానికి ముందు నిర్జీవ పదార్థాల నుండి ఉద్భవించాయని, ఆ సందర్భంలో ఏకకణపు క్రియలు ఏర్పడ్డాయని డా. బహదూర్ మూలించారు.

ఈ శాస్త్రజ్ఞులు రెండ్లరూ అనేక సంవత్సరాల క్రితం నుండి రహస్య పరిశోధన సాగిస్తున్నారు. ఆర్గానిక్ కార్బన్‌ను, ఉద్దీపన శక్తికల వస్తువులను (కేటలిస్టులు) కలిపి వాటితో సూక్ష్మ జీవులు లేకుండా పరిశుభ్రపరచి, వెలుతురు ప్రసరింప చేస్తే ఎమినో ఆమ్లములు తయారవుతాయని వారు 1954లో కనిపెట్టారు. 1957లో వారు ఎమినో ఆమ్లములను హైడ్రోజన్‌సల్ఫైడ్ జటిల మిశ్రమాలుగా వాటంతటవే జట్లు జట్లుగా కూడుకునేట్లు చేయగల్గారు. క్రిందిచేదు మీ నాలో వారి ప్రయోగాలు కంటికి కనబడని స్వరూపాలను ఉద్భవింప చేశాయి. వాటికి పెరిగే శక్తి అనేక సంబంధాలు పుట్టించే శక్తి, ఆహారానికి సంబంధించిన రసాయనికి మార్పులను చెందగల శక్తి ఉన్నాయి. జీవ పదార్థానికి కావలసిన మూడు ప్రాతిపదిక లక్షణాలు ఇవే.

ఇతర దేశాలలో కూడా ఇట్టి పరిశోధన జరిగింది. మెథేన్, అమ్మోనియా, ఉదజని వంటి సూక్ష్మ వాయువుల మిశ్రమాలపై ఉన్నత శక్తితో కూడిన ధార్మికశక్తిని ప్రసరింప చేస్తే జటిలమైన కార్బన్ మిశ్రమాలు ఏర్పడతాయని అనేక దేశాలలో జరుపబడిన ప్రయోగాలు నిరూపించాయి. రసాయనిక పరిణామం ద్వారా ఇట్టి మిశ్రమాల చేర జీవకణాలను ఉద్భవింప చేయవచ్చునే విశ్వాసాన్ని ఇవి బలపరచాయి. నిర్జీవ పదార్థం నుండి కృత్రిమంగా జీవకణాలను పుట్టించే ప్రయోగంలో తొలిసారి ఒక యువ శాస్త్రజ్ఞుడు విజయాన్ని పొందాడని క్రిందిచేదు అక్కడివారు నాలో మాస్కో నుండి ఒక వార్త వచ్చింది.

జీవకణం ఏర్పడటమే ప్రాణం ప్రవేశించిన కారణంగా సామాన్యంగా భావిస్తారు. అయితే జీవకణం ఎలా ఉద్భవించిన దన్నదే ప్రశ్న. నిర్జీవ పదార్థాల నుండి ప్రాణం ఉద్భవిస్తుందనే సిద్ధాంతాన్ని వందలాది సంవత్సరాల క్రితం లూయీస్ పాశ్చర్ త్రోసిపుచ్చారు. ఈ సిద్ధాంతాన్ని ఇమ్మే ప్రబలంగా ఉన్నారు. ప్రాణం ఉన్న వస్తువుల నుండి మాత్రమే ప్రాణులు ఉద్భవిస్తాయని నమ్మే వారు కూడా ఉన్నారు.

అనేక ప్రయోగాలను చేసి చూపిన పిదప పాశ్చర్ ఈ సిద్ధాంతాన్ని త్రోసిపుచ్చారు. పులియగల ద్రవం ఒక దానిని ఆయన కొన్ని ఫ్లాస్కుల్లో పోశారు. ఫ్లాస్కుల్లోని గాలి లోపలికి అవతలి రేణువు లేదో వచ్చి చేరకుండా జాగ్రత్త తీసుకున్నారు. ఆ ద్రవంలో ఎటువంటి క్రిములు ఏర్పడలేదు. 1864లో సోర్‌బాన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ సిద్ధాంతం తప్పనే విషయాన్ని ఈ ప్రయోగం నిరూపిస్తున్నదని చెప్పారు. మనిషి సృష్టించలేని క్రిములను ఫ్లాస్కులోకి వెళ్లకుండా చేసాయని, ఎటువంటి ప్రాణ చిహ్నాలు లేవ తనకు కనబడలేదని ఆయన తెల్పారు.

పాశ్చర్ పరిశోధించిన పరిమిత క్షేత్రం వరకు ఆయన చెప్పింది నిజమే. పాశ్చర్ వెదికినట్లుగానే సూక్ష్మ జీవులు నిర్జీవ పదార్థం నుండి రావటం లేదు. ఆ ఫ్లాస్కులోని ద్రవంలో నేటికీ ప్రాణమేదీ కనబడదు. అయితే దీనిపట్ల జీవశక్తి మొదట వస్తువుల కారణంగా కన్న ఇవి పరిమాణంలో చిన్నవి. ల కారణంగా వాటిలో జీవం ఉండవచ్చునని వాటిని పిల్చేరు. కాని అవి ఏవి చేసే తీరు అగమ్య గోచరంగా ఉంటుంది.

జీవకణాలను రుచికుంటే వాటికి కదిలే శక్తి ఉన్నది. ఆహారాన్ని పని చేయించి రసాయనిక కర్మాగారం వాటిలో ఉన్నది. పనికిరాని వస్తువులను దూరంగా నెట్టే వేటుకో గలవు. అవి గాలి పీల్చుకుంటాయి, పెరుగుతాయి. మరి కొన్ని కణాలుగా నిర్మితి చెంద గలవు. వాటిని అదే క్రమబద్ధం చేసుకో గలవు. జీవ పదార్థానికి ఈ లక్షణాలు ఉండాలని బహుశా చాలామంది అనుకుంటూ ఉంటారు. కాని కొన్ని విక కణ క్రియలను పరిశీలిస్తే ఈ లక్షణాలు అన్నింటిలోనూ కనబడవని తెలుస్తుంది. అయితే జీవ పదార్థాలన్నిటికీ ఉండవలసిన ప్రాథమిక లక్షణాలు తిరిగి సృష్టించుకో గల శక్తి, తనను తాను క్రమబద్ధం చేసుకోగల శక్తి అని సార్వత్రికంగా ఆమోదింప బడింది.

ఈ రెండు ప్రాథమిక లక్షణాలు ఉన్నట్టు కూడా క్రిమి సంతానాల విషయంలో ఇచ్చి తరంగా చెప్పలేకోం. అవి జీవ కణాల రూపు మాత్రమే గలిగి నుండా ఉండ గలవు. రెండవ లక్షణం విషయంలో, వాటికిరోజుల ఎదుటంటే ఏర్పాటైన వస్తువేదో సృష్టించ కాలేదు. మామూలుగా తిరిగి సృష్టి చేసుకునే శక్తి వీటికున్నదో, లేదో తెలియదు. తెలిసిన దల్లా ఒక క్రిమి సంతానం కనుడిన రాస్పేరటికి మరికొన్ని కనబడతాయి. మామూలు మైక్రోస్కోపు ద్వారా కూడా వీటిని చూడకలం అనే విషయాన్ని జ్ఞప్తి యందు ఉంచుకోవాలి. ఎలక్ట్రిక్ మైక్రోస్కోపు ద్వారా మాత్రమే వాటిని చూడగలం. అందులో సైతం మనకు కనబడేది ఈ విధంగా ఉంటుంది. క్రిమిసంతానం ఒక కణం యొక్క ఉపరి తలానికి అంటి పెట్టుకుని ఉంటుంది. ఒక ప్రత్యేక జబ్బు ఒక ప్రత్యేక రకం కణాన్ని ఎక్కువగుంటుంది. ఆ జబ్బు ఆ కణం కంటికి కనుబడదు. 24 గంటల తర్వాత అదే కొత్త క్రిమి సంతాన రేణువులు కనుబడతాయి. అవి కొత్త కణాలను అంటుకోవటానికి సిద్ధంగా ఉంటాయి. అప్పుడే మొదటి కణం నశించి పోతుంది. ఈ వ్యవహారం ఏం జరుగుతుందో మాత్రం తెలియదు.

ఈ క్రిమి సంతానాలకు ఒక విధమైన ప్రాణమే అన్నట్టుగా క్రిమి సంతానాన్ని పరిశీలన చేయ్యటం వల్ల కొన్ని రకాల క్రిమి సంతానాలు పూర్తిగా మ్యాక్టీరియా, అచ్చం, ప్రొటోజోవాలో సంక్లిష్టమైన తత్వాన్ని కలిగి ఉండి లేవు. ఈ రెండు ప్రధానాలు ప్రజలకు ఆశ్చర్యమైనటువంటివి. వీటి సిద్ధాంతి ద్వారా ఈ ప్రజనన స్థానం ఈ క్రిమి సంతానంలో కొనసాగుతుంది. క్రిమిలోనూ, సిలియులోనూ ఉన్న న్యూక్లియస్ అచ్చం రెండు రూపాలై కనిపిస్తున్నదని శాస్త్రజ్ఞులు పరిభాషలో దీనిని 'డి. ఎన్. ఏ' అని 'ఆర్. ఎన్. ఏ' అని అంటున్నారు. ఇందులో 'డి. ఎన్. ఏ.' అనేదానిలో ఒక కణం ఒక ప్రతి రూపాన్ని సృష్టించే యుగల లక్షణాలు ఇమిడి ఉన్నట్టు శాస్త్రజ్ఞులకు బాగా తెలుసు. ఇటీవల బోనాలు శాస్త్రంలో జరిగిన పరిశోధన అర్థం ఈ 'డి. ఎన్. ఏ' ఎట్లా పని చేస్తున్నదీ అని తెలుసుకోవటాన్ని గురించే జరిగాయి. ఈ రెండిన దానిని బట్టి 'డి. ఎన్. ఏ' ప్రస్తుత అతి బలమైనదనిగా ఉంది. దానిని గురించి పూర్తిగా అవగాహన అయిందని అనుకోవటానికి వీలు కన్పించింది. అయితే ఈ 'డి. ఎన్. ఏ'లో ఉన్న ప్రేరక శక్తిని రెండు ప్రయోజనాలను సాధిస్తున్న విధంగా కన్పిస్తున్నది. 1. ఇది ప్రొటీన్లను సృష్టిస్తుంది. సర్వమైన జీవద్రవ్యం ఈ ప్రొటీన్లను మూలంగానే ఏర్పడుతున్నది. జీవద్రవ్యం ఈ ప్రొటీన్లలోని సంక్లిష్ట పదార్థాల సమూహాల పిండంగా ఉంది. 2. కొత్త కణాలలో అంతర్భూతమై ఉండే విధంగా తన్ను తాను క్రమ సృష్టి చేసుకోవటం. అయితే దీనికి ఈ శక్తి ఎట్లా వచ్చింది? ఎందుకు వచ్చింది? ఎప్పుడు వచ్చింది? అనే ప్రశ్నలకు ఇక్కడ సమాధానం సమర్థనం లేదు. (సశేషం)

కామన్‌వెల్తు ఆర్థిక మంత్రుల సభ

కౌలాంపూర్, ఆగస్టు 11: కామన్‌వెల్తు ఆర్థికమంత్రుల సమావేశ సెప్టెంబరు 1 మొదలు 4 దాకా ఇక్కడ జరుగుతుంది. భారతదేశం తరఫున ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈ సభకు హాజరవుతారు.

మంత్రులపై ఆరోపణలు
హైకమాండ్‌కు పంపాలి

న్యూఢిల్లీ, ఆగస్టు 11:— తోటి కాంగ్రెసు నాయకులపై ముఖ్యంగా మంత్రులపై అవినీతి ఆరోపణలను కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి నివేదించకమునుపే పత్రికలలో బహిరంగ ప్రకటనలు గావిస్తే అట్టి కాంగ్రెసు నాయకుల విజ్ఞప్తులను తాము పరిశీలించబోమని, పైపెచ్చు వారిపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోగలమని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడు విలేకరులగోష్ఠిలో తీవ్ర హెచ్చరిక చేశారు అట్టి మనస్తత్వాన్ని తీవ్రంగా నిరసించారు.

త్వరలో జరుగబోవు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు, కార్యవర్గాల సమావేశ వర్చసియాంశాలగురించి శ్రీ కామరాజ నేడు (వధని శ్రీ శాస్త్రితో చర్చించారు కేరళ కాంగ్రెసు 'చాక్' వారీ యులు నేడు శ్రీ కామరాజను కలుసుకున్నారు.

విలేకరుల గోష్ఠిలో శ్రీ కామరాజ ఇలా అన్నారు.

"తోటి కాంగ్రెసునాయకులపై చేసే ఆరోపణల వివరాలను మాకు సమర్పించేముందు పత్రికలలో ప్రకటించిన సందర్భాలున్నాయి. దీనివల్ల అవతలి వారికి బాధకలుగడమేగాక దేశమంతా అవినీతిపరులతో నిండిపున్నదన్న పొరపాటు భావం కలుగుతుంది. నిజానికి ఒక అమెరికన్ విలేకరి నన్ను ఆ ప్రశ్నించాడు. అది నిజంకాదని, పార్టీస్థాయిలోను, పరిపాలనా స్థాయిలోను, అవినీతి నిర్మూలనకు భారతదేశంలో తగుచర్యలు తీసుకోబడుతున్నవని చెప్పాను."

శ్రీ శాస్త్రిని శ్రీ కామరాజు నేడు రెండు పార్టీలు కలుసుకున్నారు. గంటసేపు మాట్లాడారు. రాజస్థాన్, యు. పి. లనుంచి రాజ్యసభకు జరిగే ఉపఎన్నికల కాంగ్రెసు అభ్యర్థుల విషయంకూడా ప్రస్తావనకు వచ్చినది.

కేరళ కాంగ్రెసు "చాక్" వర్గీయులు నలుగురు నేడు శ్రీ కామరాజ్‌ను కలుసుకుని శ్రీ శంకర్‌పై వచ్చిన ఆరోపణలను వివరించాలని కోరారు. త్వరలో ఏర్పడనున్న కేరళ ఎన్నికల సంఘంలో ప్రాతినిధ్యం అర్థించారు. సెప్టెంబరు మూడవ వారంలో తాము కేరళ వచ్చినపుడు పరిపాలిత స్వయంగా పరిశీలిస్తామని శ్రీ కామరాజ్ హామీనిచ్చారు. అయితే ఇక్కడకు వచ్చేముందు ప్రకటించిన ప్రకటనల పట్ల అభ్యంతరం తెలిపారని తెలిసింది.

సెప్టెంబరు 13, 14 తేదీలలో శ్రీ కామరాజ బీహారు సందర్శిస్తారు. కాంగ్రెసు కార్యకర్తల సమావేశాలలో ప్రసంగిస్తారు.

లేఖలు

కాశీబుగ్గ సమితి ఆరోగ్య కేంద్రం

ఆర్యా,

శ్రీకాకుళం జిల్లా టెక్కలి తాలూకా కాశీబుగ్గ సమిత

సమస్యల పరిష్కారానికి అకుంఠిత దీక్షతో కృషి

జిలాకాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో తిమ్మారెడ్డి ఉద్బోధ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11: రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థను పటిష్టంచేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెసు కార్యకర్తలు దీక్షతో కృషిచేయవలసిన ఆవశ్యకతను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు నొక్కివక్కాణించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయంలో నేటి ఉదయం జిల్లా కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ప్రారంభమైంది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో సహా రాష్ట్ర మంత్రులు కూడా సమావేశానికి హాజరైనారు.

సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ తిమ్మారెడ్డి రెండేళ్ళక్రితం కాంగ్రెసు సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో అభిప్రాయభేదాలవల్ల, పరస్పర్యాలవల్ల బలహీనపడిపోయిందని, కాని నేడు ఆ పరిస్థితిపోయి సంస్థలో చక్కని ఐక్యత నెలకొని ఉన్నదని అన్నారు. ఈ ఐక్యతను మరింత ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత రాష్ట్రీయ వాయకులపైనే గాక, జిల్లాల్లోని కాంగ్రెసు కార్యకర్తలపైన కూడా ఎంతగానో ఉన్నదని ఆయన అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ఇంకా యిలా అన్నారు: "వివిధ సమస్యల పరిష్కార విషయంలో మనం దేని దృక్పథంలో మార్పురావాలి. ఏదో ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెసు మంత్రులు చేస్తున్న కృషివల్లనే అన్నీ తీరిపోతాయనే భావాన్ని మనం విడనాడాలి. ఇప్పుడు కాంగ్రెసు సంస్థ కేవలం 'పరిపాలన సంస్థ' గా ఉన్నది. ఈ పరిస్థితిపోవాలి. మనం సంస్థను నిర్మాణపరంగా రూపొందించాలి, అందుకు మనవి వివిధ ప్రజాసంస్థలను స్థాపించి ప్రజా సమస్యల పరిష్కారానికి పూనుకోవాలి. ప్రభుత్వాధినేతలు క్రమపరిపాలన నిర్వహణ చేయూలంటే జిల్లాలలో, తాలూకాలలో ఉన్న కాంగ్రెసు కార్యకర్తలు వారికి అన్నివిధాల అండదండలు చేకూర్చాలి."

గ్రామ పంచాయతీలు, సమితులు పరిషత్తులలో ఉన్న కాంగ్రెసువాదులు నిర్వహించవలసిన బాధ్యతలనుగురించి ఆయన ప్రస్తావించారు. ఈ సంస్థలు అన్నిటిమధ్య చక్కని సమన్వయం ఉండవలసిన ఆవశ్యకతను ఆయన నొక్కి వక్కాణించారు.

రైతు, వ్యవసాయ కూలీ, యువజన, విద్యార్థి ఉపాధ్యాయ మహిళారంగాలన్నిటిలోను కాంగ్రెసు కార్యకర్తలు ఆయాసంఘాలు స్థాపించి కృషిచెయ్యాలనిఆయన సూచించారు. యువకాంగ్రెసు కార్యకర్తలకు అధ్యయన తరగతులు, సీనియర్ కాంగ్రెసు కార్యకర్తలకు రిఫ్రెషరు తరగతులను నడపాలని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు.

పి. సి. సి. అధ్యక్షుని ప్రసంగానంతరం సమావేశంలో చర్చ ప్రారంభమైంది. ముఖ్యమంత్రితో సహా పలువురు నాయకులు, జిల్లాల ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. చర్చ రేపుకూడ జరుగుతుందని తెలిసింది.

పురపాలక సంఘాల నిర్వహణ నివేదికలు

హైదరాబాదు, ఆగస్టు 9: అనకాపల్లి, నారాయణపేట, కరీంనగర్, శ్రీకాకుళం పురపాలక సంఘాల నిర్వహణపై 1962—63 సంవత్సరపు నివేదికలు, ప్రభుత్వ వ్యాఖ్యానాలతో సహా విడుదల చేయబడినాయి.

శ్రీకాకుళం పురపాలక సంఘం నిర్వహణకు సంబంధించిన నివేదిక యీవత్సరపట్టడానికి విద్యుత్ సౌకర్యాలు కల్గించినా అవి సరిపోతాయని చెప్పలేమని తెలియచేసింది. నిర్బంధ ప్రాథమిక విద్యాపథకాన్ని ప్రవేశ పెట్టినప్పటికీ 2,723 మంది చిల్లలను చదువు చెప్పకుండా వదిలి పెట్టారు. పురపాలక సంఘం హైస్కూలు, బహుళ ప్రయోజన ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య హెచ్చింది. కాని ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలో ఉత్తీర్ణుల శాతం చాలా తక్కువగా ఉన్నది. ఈ వ్యవధిలో పురపాలక సంఘం వైద్య సంస్థను దేనినీ నిర్వహించలేదు. 1961—62 వార్షికఆడిట్ నివేదిక సంవత్సరాంతంలో జరుపబడింది. ఆడిట్ లభ్యం తరాలకు చెప్పిన సమాధానాలు సంతృప్తికరంగా లేవు. మొత్తం మీద ఈ పురపాలక సంఘం నిర్వహణ బాగుండలేదని నివుత్పించబడింది.

కరీంనగర్. నారాయణ పురపాలక సంఘాల నిర్వహణపై నివేదికలు, విమర్శలను స్వల్పంగా కుదించి నివుత్పించారు.

1962—63లో అనకాపల్లి పురపాలక సంఘం నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నదని నివేదిక పేర్కొన్నది.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, ఆగస్టు 10: పర్యటనకు గవర్నరు శ్రీ యం. చెన్నారెడ్డి ఈనెల ఉదయం రాజభవన్‌లో గవర్నర్‌ను సందర్శించారు.

గవర్నరు శ్రీమతి సత్యవతి నాయుడిని అమెరికా రాయబారి శ్రీ డి. పాల్సన్ మర్యాదపూర్వకంగా సందర్శించి తమ స్వాగతము చెప్పారు. శ్రీ పాల్సన్ గౌరవార్థం విందు జరిగింది.

మరికొన్ని ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన

4 వ ప్రణాళికలో తప్పని సరని శ్రీ సంజీవరెడ్డి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11: నాల్గవ ప్రణాళికలో మరికొన్ని ఉక్కు కర్మాగారాలను నిర్మించుకోవలసిన అవసరం తప్పకుండా వుంటుందని కేంద్ర ఉక్కు, గనులమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

మహబూబ్‌నగర్ నల్లమడుగులో జరుగనున్న పారిశ్రామికకేంద్రములవద్ద రు 50 లక్షలతో నిర్మించబడిన, 12 చేల కార్మికుల తాలూకల 'మార్యలక్ష్మి కాటన్ మిల్లు' ను ఆదివారంనాడు ప్రారంభోత్సవము గావించిన సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి యిలా అన్నారు: "వాయువ్య ప్రణాళికాంతానికి 180 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తిచేయాలని లక్ష్యముగా పెట్టుకున్నాము. కాని ప్రస్తుత విస్తరణ కార్యక్రమాన్ని పరిశీలించితే పాతిక, 30 లక్షల టన్నుల మేరకు లక్ష్యసాధనలో లోటు ఏర్పడవచ్చు. నాల్గవ ప్రణాళికలో టాకాలో ఉక్కు కర్మాగారము నిర్మాణము అవుతుంది. అందులో 40 లక్షటన్నుల ఉక్కు సాలీనా ఉత్పత్తి అవుతుందని నా అంచనా నాలుగో ప్రణాళికలో మరికొన్ని ఉక్కు కర్మాగారాలను నిర్మించుకోవలసిన అవసరముతప్పకుండా వుంటుంది.

దర్యాప్తు భద్రతా సర్వీసుల కార్యాకలాపాలు

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9: ఆంధ్రప్రదేశ్‌లోని దర్యాప్తు, భద్రతా సర్వీసుల అధ్యక్షుడు శ్రీ టి. భాస్కరరావు నిన్న మైసూరు కేఫ్‌లో పత్రికా ప్రతినిధులకు ఈ సంస్థ నిర్వహించే పనులను వివరించారు. మేనేజింగు డైరక్టరు శ్రీ ఎన్. బాలకృష్ణ నాయుడు, ఎగ్జిక్యూటివ్ డైరక్టరు శ్రీ ఎన్. కామేశ్వరరావు, జీఎల్ డైరక్టరు శ్రీ రాయ్ శంకర్ పెర్నాడ్, అడ్మినిస్ట్రేటివ్ డైరక్టరు శ్రీ ఎన్. బాలసుబ్రహ్మణ్యం కూడా హాజరైనారు.

ఈ సంస్థ అమెరికా, బ్రిటన్, యూరోప్‌లలో ఉన్న సంస్థల మాదిరిలో పని చేస్తుందని ఇది భీమా సర్వేలు, వ్యాపార రహస్యాలు దొంగ లెక్కలు, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన మున్నగు విషయాలలో దర్యాప్తులు చేసి చర్యలు తీసుకుంటుంది.

సివిక్ బోర్డు

ప్రదేశ్ కాంగ్రెసు సివిక్‌బోర్డుకు శ్రీ జె. చొక్కారావు ప్రతిపాదించగా శ్రీ మీర్ అహ్మద్‌అలీఖాన్ బలపరచగా, ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నికైనారు :—

సర్వశ్రీ జె.వి. నరసింగరావు, బి.వి.గురుమూర్తి, సుద్దూరి సుబ్బారెడ్డి, ఏ.వి.సి.కేశవరావు, అల్లూరి బాపిరెడు, బి.రాజగోపాలరావు, శ్రీమతి కుముదినీదేవి.

శ్రీ ఎన్.నారాయణప్ప ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికోద్యోగిగా శ్రీ కృష్ణంబహదూర్ ప్రతిపాదనపై, శ్రీమతి రోడామిస్త్రీ బలపరచగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

వలంటీరుబోర్డుకున భ్యులను నియమించే అధికారం ప్రదేశ్‌కాంగ్రెసులోని నలుగురు సభ్యులను నియమించే అధికారం సర్వసభ్య సమావేశం అధ్యక్షులకు ఇచ్చారు.

దేశీయాంగమంత్రి శ్రీ కె. ఎల్. నందాకు డా 6 వ తేదీన బెంగుళూరులో పౌరసన్మానం జరిగింది.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నిక సంఘం సభ్యులు ఎన్నిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి అధ్యక్షతన, ఈ క్రిందివారు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘానికి ఎన్నికైనారు :—

శ్రీయుతులు పి.వి.జి.రాజు, తోటరామస్వామి, ఆలపాటి వెంకట్రామయ్య, ఏ.వి.సుబ్బారెడ్డి, రుక్మిణమ్మ, డాక్టర్ ఎం.చెన్నారెడ్డి, పూకల రామచంద్రారెడ్డి, వి.బి.రాజు, మీర్ అహ్మద్ అలీఖాన్.

శ్రీ సిద్ధారెడ్డి ప్రతిపాదించగా, చెంగల్వ రాయనాయుడు బలపరచగా పైవారు ఎన్నికల సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆహార సమస్యపై ఆందోళన సహించేదిలేదు

—నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11:

దేశీయాంగమంత్రి శ్రీ నందా నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆహారసమస్యపై ఆందోళన సాగించడానికి రాజకీయపక్షాలు చేస్తున్న సన్నాహాలను గూర్చి ప్రస్తావించి "సంఘ వ్యతిరేకశక్తులు అభివృద్ధి చెందకుండా చూడ్డానికి భారత ప్రభుత్వం కృతనిశ్చయం అయివుంది" అని ఖచ్చితంగా ఉద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

"దేశంలో శాంతి భద్రతలను కాపాడటం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం. ప్రభుత్వం ఆ కర్తవ్యాన్ని పరిపాలించి తీరుతుంది." అని గూడా శ్రీ నందా విశదం చేశారు.

దేశంలో కొన్ని రాజకీయపక్షాలు ఆహార పరిస్థితిని తమ స్వార్థంకోసం వాడుకుందామని పెట్టుకున్నట్లు తోస్తున్నదని కూడా శ్రీ నందా అన్నారు.

నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం 2¾ గంటలపాటు జరిగింది. ఈ సందర్భంలో ఆహార సమస్యను గూర్చేగాక, అవినీతి సమస్య మొదలైన సమస్యలను గూర్చి గూడా చర్చ జరిగింది. దాదాపు 40 మంది సభ్యులు దాకా ఈసభకు హాజరైనారు. చాలామంది ఈ జరిగిన చర్చలో పాల్గొన్నారు.

గురువారంనాడు శ్రీనందా తిరిగి నీతిని కలుసుకుంటారు.

ఇవ్వాళ్ల జరిగిన సమావేశంలో శ్రీనందా అవినీతి నిరోధాన్ని గూర్చి గూడా మాట్లాడారు అందు నిమిత్తం తీసుకుంటున్న చర్యలను గూర్చి వివరించారు. మంత్రులమీద అవినీతి ఆరోపణలువస్తే వాటిని గూర్చి వెంటనే పనిజరిపించడం అవసరమని, అట్లుగాక ఆ ఆరోపణలను అట్లా నానిస్తే కాంగ్రెస్‌కు చెడుపు జరిగిపోవడమేగాక, సంస్థకు పేరు పాడైపోతుందన్నారు.

సంతానం సంఘం సిఫార్సులను ప్రభుత్వం చాలావరకు ఆమోదించిందని, అయితే అందులో కొద్దిమార్పులు జరిగాయని ఈ వ్యవహారంలో ప్రభుత్వం ఏమిచేసింది పార్లమెంటుకు వచ్చే సమావేశంలో నివేదించబడుతుందని శ్రీనందా తెలియజేశారు.

రాజకీయ ఉద్యమాలతోను, ఆందోళనలతోను ప్రభుత్వోద్యోగులు సంబంధం పెట్టుకుంటూ వుండటాన్ని శ్రీ నందా విమర్శించారు. అటువంటివని ఉద్యోగులకు తగదన్నారు ఈ పద్ధతిని ఇట్లా కొనసాగనిస్తే దేశంలో స్థిరత్వానికి ప్రమాదం సంఘటిల్లుతుందన్నారు.

అహ్మదాబాదులో ఆహార పరిస్థితిపై ఆందోళనగురించి ప్రస్తావించి, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి రాజకీయపక్షాలు ఈ పరిస్థితిని ఉపయోగించుకోవాలని యత్నించాయని, అందుకొసం ఆ పార్టీలు చేయనలసిందంతా చేశాయని, కాని విఫలమైనాయని శ్రీ నందా వివరించారు.

"ప్రజలలో కొద్దిసంఖ్యాకులు ప్రభుత్వం వైపున వున్నారు. అహ్మదాబాదులో పరిస్థితిని అదుపులో వుంచడానికి పోలీసులు బ్రహ్మాండంగా పనిచేశారు" అన్నారు.

కమ్యూనిస్టులలో అతివాద మితవాద వర్గాలు రెండింటనిగురించి కాంగ్రెసువాదులు జాగ్రత్తగా మెలగాలి, ఈ రెండువర్గాల కమ్యూనిస్టులు ప్రభుత్వానికి ప్రమాదాన్ని తెచ్చిపెట్టాలనుకునే నాస్తికులని, కాబట్టి వీరిని ఒకరకంటిలో పెట్టుకుంటూ మెలగడం అవసరమని శ్రీనందా హెచ్చరించారు.

"ఇతర పార్టీలకు కమ్యూనిస్టులు ఆందోళనలు చెయ్యాలనుకునేవాళ్ళు, ప్రభుత్వానికి కష్టాలు తెచ్చిపెట్టాలనుకునేవాళ్ళు" అని హెచ్చరించారు.

దేశంలో ధరలు పెరుగుతున్నాయంటే, అందరకు అమకు రాకుండా పుట్టుకున్న దొంగడబ్బు, పిరిటిబజారుడబ్బు పెద్ద కారణాలుగా శ్రీ నందా పేర్కొన్నారు.

"దేశంలో శాంతి భద్రతలను కాపాడటం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం. ప్రభుత్వం ఆ కర్తవ్యాన్ని పరిపాలించి తీరుతుంది." అని గూడా శ్రీ నందా విశదం చేశారు.

8 గంటలకుపైగా మంతనాలు జరిపారు.

ఆ అనంతరం పత్రికా నిలేఖరులతో మాట్లాడుతూ "ఇప్పుడు ఉభయులు ఒకరి అభిప్రాయాలను ఒకరు, ఈ సమస్యకు సంబంధించిన ఆవేక విషయాలపై అర్థం చేసుకోగల్గాలు" అని శ్రీ నందా విశదంచేశారు.

కాంగ్రెస్ తీర్మానంపై జాన్సన్ సంతకం

వాషింగ్టన్, ఆగస్టు 11; ఉత్తర వియత్నాం వ్యవహారం సందర్భంగా అమెరికా కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానంపై అధ్యక్షుడు శ్రీజాన్‌సన్ సంతకం చేశారు.

"ఇందులో అమెరికా వైఖరి ఏమిటో స్పష్టంగా పేర్కొనబడింది: ఎవరుసాయుధ దండయాత్ర సాగించినా, అమెరికా ఎదుర్కొంటుంది, ఆగ్నేయ ఆసియాలో సహాయం అర్థించినవారికి అమెరికా సహాయంచేస్తుంది. అని శ్రీ జాన్‌సన్ అన్నారు.

పంజాబులో 60 లక్షల ఎకరాలు జలమయం

చండీఘర్, ఆగస్టు 10: పంజాబ్‌లో సేద్యంచేయబడిన మొత్తం భూమిలో సగభాగం జలమయమైపోగా ప్రమాదం ఏర్పడ్డదని ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ నేడు విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

60 లక్షల ఎకరాల భూమి మీద నీరు నిలిచి ఉన్నట్లు ఆయన చెప్పారు.

ఆదేను ఆదుకోవటానికి రు 70 కోట్లు కావలసి ఉంటుందన్నారు.

కర్నాటక కమ్యూనిస్టు పార్టీలో చీలికలు

బెంగుళూరు, ఆగస్టు 10: బెంగుళూరు, దక్షిణ కెనరా, కోలారు ప్రాంతాలలో ప్రత్యర్థి సంఘాలు ఏర్పాటుకావడంతో కర్నాటకకమ్యూనిస్టుపార్టీలో చీలికలు బయటపడ్డాయి.

కర్నాటక కమ్యూనిస్టుపార్టీ సమితి సమావేశం నవంబర్‌లో జరుగుతుందని తెలుస్తున్నది. (స్వ. వి)

ప్రమాదభరితమైన ఆహారపరిస్థితి

ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత : జనసంఘం అధ్యక్షుని హెచ్చరిక

గ్వాలియర్, ఆగస్టు 11: దేశంలో ఆహారపరిస్థితి ఇప్పటివలెనే వుండేటట్లయితే కొట్లాటలు, దొంగిలు, శాంతిభద్రతలు భగ్నం కావడం సంభవిస్తాయనీ కాబట్టి ప్రజలకు ఆహారధాన్యాలు చవకగా లభించజేయటానికి ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోవాలనీ భారతీయ జనసంఘం అధ్యక్షుడు దేవీప్రసాద్ ఘోష్ అన్నారు.

జనసంఘం వార్షిక సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ శ్రీ ఘోష్ అధికారం చెలాయిస్తున్న కాంగ్రెస్ పక్షం పెద్ద పెద్ద వ్యాపారస్థులతో, దొంగ వ్యాపారం చేసేవారితో 'కుమ్మక్కు' అవుతోందని ఆరోపించారు.

అవినీతి నిర్మూలనానికి సదాచార సమితుల ఏర్పాటు మొదలైన అరకొర పనులు పనికిరావనీ, ప్రస్తుతపు ఫర్మిట్—కోటా—లైసెన్సు పద్ధతి పోయి, చక్కని పథకాలతో పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పరచటం జరగాలనీ ఆయన అన్నారు. అవకతవక ప్రణాళికలు, లోటు బడ్జెట్టు పద్ధతే ధరలు పెరగటానికి కారణమనీ, ప్రభుత్వ వ్యాపారం, జాతీయీకరణం మొదలైనవాటివల్ల లాభం ఏమీ వుండదనీ అన్నారు.

తొల్దేల్ల శ్రీ ఘోష్ జవహర్‌లాల్ నెహ్రూకు తోడుబుట్టినవ్యక్తి, ఆయన అస్థికలుంటే, ప్రవహించేచోటు ఒక పవిత్ర స్థలం, రాజకీయజ్ఞుడు, గమ్యస్థానంవారనీ, అందుచేతనే ప్రజలు నాయకులంతా వినితంచారనీ అన్నారు.

ధరల ప్రభుత్వం నెహ్రూ పాలిస్తోన్న "కృత్రిమరహిత విధానాన్ని" విడనాడాలనీ, దేశీయ విధానాన్ని వాస్తవ దృష్టితో రూపొందించి ప్రజలందరూ దేశానికి ప్రతిస్పందించేలా శ్రీ ఘోష్ అన్నారు. శ్రీయుతులు సి. రాజగోపాలాచారి, జైప్రకాశ్ నారాయణ, కాశ్మీర్, నాగాభూమి పరిస్థితులను చేస్తున్న వ్యవహారాలను మాటిమాటికి శ్రీ ఘోష్ తీవ్రంగా నిరసించారు.

బీహార్ స్వతంత్రపార్టీ రద్దు నిర్ణయం

కె. ఎస్. సింగ్ దిగ్భ్రాంతి

పాట్నా ఆగస్టు 10: స్వతంత్రపార్టీ వ్యవస్థకు సంబంధించిన ఉపసంఘం బీహార్ స్వతంత్రపార్టీని, తాత్కాలిక కార్యవర్గాన్ని రద్దు చేయాలని చేసిన నిర్ణయం బీహార్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. సింగ్‌కు చాలా ఆశ్చర్యాన్ని, దొప్పి దిగ్భ్రాంతిని కల్గించింది.

బీహార్‌పార్టీపై ఆరోపణలను గురించి శ్రీ మున్షీనుంచి ఇంకా ఉత్తరం విడ్రుందని నేను అనుకుంటూ వుండగా ఈ నిర్ణయం జరగడం ఇంకా ఆశ్చర్యంగా వుంది. అని శ్రీ సింగ్ నిన్న ఒక ప్రకటనచేశారు.

ఈ ఆరోపణలపై విచారణకు స్వతంత్రపార్టీ శ్రీమున్షీని నియమించవుంది.

గోదావరిపై బరాజ్

మంత్రి ఎ. సి. ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 11: "గోదావరి బరాజ్ విషయంలోవచ్చే వేనవిలో ఒక నిర్ణయం తీసుకుంటాం. ఈ వేనవిలో ఒక భాగములో పునాదుల అడుగు బయటకు అగుపించింది. అక్కడ ఇసుపక్కడీలను పదిఅడుగుల లోతు అనరాగా వేయించాము. అందువల్ల శం ఏడాదికి పరవాలేదు" అని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇవాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

మంత్రి ఇంకా ఇలా అన్నారు: 'గోదావరి బరాజ్ పనియత్నం మేము ఏంలో ఆరంభిస్తాం, అది మేతీరాల, రాజమహేంద్రవరం వద్ద గోదావరిపై రోడ్డు కమ్ రైలువంతెన విషయంలో కేంద్ర అర్థికమంత్రితోనే గాక, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజులోగూడా దాని అవసరాన్ని చెప్పానని, అది దేశ్రానికి వారు అన్నారని ఈ విషయమై నిరసనప్రతాలు తగవని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

హనుమాన్ జంక్షన్‌లో కలరా : స్త్రీ మృతి

హనుమాన్ జంక్షన్, ఆగస్టు 11: ఈ నెల మొదటివారంలో కలరా సోకి ఇక్కడ అవ్వనవీడు జంక్షన్ ప్రాంతంలో ఒకస్త్రీ మరణించింది. మరో ముగ్గురికికూడా కలరా సోకినట్లు తెలిసింది.

నూజివీడు ఆరోగ్య శాఖాధికార్లువచ్చి, కలరా నిరోధక సూచనలుచేశారు. పశ్చిమ గోదావరి జిల్లానుండి ఆరోగ్య శాఖాధికార్లు నిన్న టికికూడా రాలేదు. వీధులవెంట మన్నుచల్లించడము ఎంతైనా అవసరమని ప్రజలు బహిస్తున్నారు.

మనిషికి రోజుకు ఒకకిలో బియ్యం

చౌకదుకాణాలకు కలెక్టరు ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11: మనిషికి రోజుకు రెండుకిలోలకు బదులు ఒక కిలో బియ్యం ఇవ్వవలసిందిగా జంటనగరాల లోని చౌకదుకాణాలకు కలెక్టరు పుత్తర్వు చేశారు.

కావలసినన్ని గోధుమలను తీసుకొని అమ్మవలసిందిగా చౌకధర దుకాణ యజమానులు సమావేశములో కలెక్టరు శ్రీ పి. వి. రత్నం చెప్పినట్లు తెలుస్తోంది.

చౌక దుకాణదారులు, లైసెన్సుదారులు గోధుమలను తీసుకొనుటకు వీలుగా గిడ్డంగులు అను ఆదివారంనాడు తెరవవుంచవలసిందిగా గిడ్డంగి ఉద్యోగులను ఆదేశించారు.

ఉస్మాన్‌గంజ్, ఇతర చోటు బజార్లలో విచారించగా నున్నబియ్యం నిల్వలు బాగా వున్నట్లు తెలుస్తోంది. 1300 బస్తాల బంగారు తీగలు నిల్వవున్నట్లు ఈ రకము బియ్యానికి ఇంకా ధర నిర్ణయం కాలేదని చోకు వర్తకుల సంఘం ప్రతినిధి ద్వారా తెలుస్తోంది.

ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు బియ్యాన్ని విక్రయిస్తున్నట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

పూర్వపు కేంద్రాలలో ధరలస్థిరీకరణపై వాడకము లేదు. కేంద్రాలలో సన్నబియ్యం ఆధారపడ వుంటుందని వాడకము కేంద్రాలు హైదరాబాద్ సికింద్రాబాద్ కేంద్రాలకు సరుకును కంట్రోలు ధరలకు చోకు వర్తకులకు సరఫరా చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపైనే వుందని అయన అన్నారు.

కిలో 46 పైసలు: కృష్ణాకలెక్టరు హామీ

బందరు, ఆగస్టు 11: ప్రభుత్వోద్యోగులకు కిలో 46 పైసల ధరకు ప్రభుత్వ చౌకడిపోలలో బియ్యం లభ్యమయ్యేట్లు చేసేందుకు కృషి చేస్తాను. అని కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ అంజద్ అలీఖాన్ మొన్న పురమందిరంలో జరిగిన తూర్పు కృష్ణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

ఈ సమావేశానికి శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షత వహిస్తూ, జిల్లాస్థాయిలో స్టాఫ్ కౌన్సిళ్లు సెప్టెంబర్ 1 నుండి ప్రారంభం కానున్నాయనీ, ఢిల్లీలో జరిగే జాతీయ అభివృద్ధిమండలి సమావేశానికి వెళ్లివచ్చిన తరువాత కరువుభత్యాల విషయం తేల్చగలమని ముఖ్యమంత్రి చెప్పారనీ విశదంచేశారు కార్యదర్శి శ్రీ సోమయాజులు నివేదికను, సందేశాలను చదివారు. ఆటలపోటీలలో విజేతలకు బహుమతులను శ్రీ శ్రీరాములు పంచిపెట్టారు.

ఈ నెల 7 వ తేదీనుండి రాష్ట్రంలో అమలు చేస్తున్న బియ్యంధరల నిర్ణయం సామాన్య, మధ్యతరగతి ప్రజలకు నిరాశ నిస్పృహలను కల్గిస్తున్నదనీ, మిల్లర్లకు అనుకూలంగా ప్రభుత్వం ధరలు నిర్ణయించడనే విమర్శ వినవస్తున్నదనీ, తెలిసిన దున్నారు 52 ల ధరను లేని అనంతరం 7 మాసాలకు రు 66 లుగా ధర్మబద్ధం చేయటం ప్రజలకు మరింతభారం కల్గిస్తున్నదని. అందువేత ఖరీదుయాన్ని ఇనుపకు శీలించి డిపోలో కిలో 55 పైసలకు అమ్మాలనీ, తిప్పున అదాయం కలవారికి సబ్సిడీపద్ధతిని అమలు చేయమనీ కోరుతూ మొన్న పట్టణ యువజనకాంగ్రెసు సమావేశం తీర్మానించింది.

చింతపల్లి బ్లాక్‌లో కలరా

హైదరాబాద్, జూలై 11: నల్గొండ జిల్లా చింతపల్లి పంచాయతి సమితి బ్లాక్‌లోని కొన్నిగ్రామాల్లో కలరా ప్రారంభమైనట్లు వార్తలు అందినా నివేదికద్వారా తెలుస్తోంది. సమితి అధ్యక్షులు శ్రీ సి. నల్లారెడ్డి, మెడికల్ ఆఫీసరు డాక్టర్ అబ్దుల్ తో, బి. డి. ఓ. శ్రీ మహమ్మద్ అహమ్మద్‌లతో కలిసి ఆ ప్రాంతములో పర్యటిస్తున్నారు.

ముఖ్యమంత్రులతో శ్రీ నందా చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: మైసూరు, నవరాష్ట్రాల ముఖ్యమంత్రులు నిజలింగప్ప, సదాశివరావ్ పాటిల్, ఎస్. కె. పాటిల్, ఏ. పి. జైన్, గోవాదేశ ప్రధాని దేశాయ్ లు ఈ నెల 13 వ తేదీన ఢిల్లీలో కేంద్ర ఉపమంత్రి శ్రీ నందాతో ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులతోను చర్చలు జరుపుతారని తెలుస్తోంది.

కాంగ్రెస్ తీర్మానంపై జాన్సన్ సంతకం

వాషింగ్టన్, ఆగస్టు 11; ఉత్తర వియత్నాం వ్యవహారం సందర్భంగా అమెరికా కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానంపై అధ్యక్షుడు శ్రీజాన్‌సన్ సంతకం చేశారు.

"ఇందులో అమెరికా వైఖరి ఏమిటో స్పష్టంగా పేర్కొనబడింది: ఎవరుసాయుధ దండయాత్ర సాగించినా, అమెరికా ఎదుర్కొంటుంది, ఆగ్నేయ ఆసియాలో సహాయం అర్థించినవారికి అమెరికా సహాయంచేస్తుంది. అని శ్రీ జాన్‌సన్ అన్నారు.





రాష్ట్ర వార్తలు

కర్నూలుజిల్లాలో శిస్తు బకాయిల వసూలు

వాయిదాకు ముఖ్య మంత్రి హామీ

కర్నూలు, ఆగస్టు 9 : "కర్నూలుజిల్లాలో ప్రత్యేక పిబ్బందితో వసూలుచేస్తున్న భూమి శిస్తు బకాయిలను కొంతకాలం వాయిదా వేయుటకు ప్రయత్నించగలని" ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ తనకు విజ్ఞప్తి చేసిన రాయచార సర్దానికి తెల్పారు.

'అంతేకాదు పేద కౌలుదారులు, చిన్న చిన్న రైతులు కిట్టలేని - ఇబ్బందులన్నీ తప్పకుండా కొంతకాలం ఇస్తానికూడా ముఖ్య మంత్రి తెల్పారు.

ఈ రాయబారవర్గంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి.పి.తిమ్మారెడ్డి, శ్రీయుతులు కె.విజయ భాస్కరరెడ్డి, మద్దూరు సుబ్బారెడ్డి, వి.ఎన్.రామకృష్ణారెడ్డి శ్రీమతి జయరాజు డాక్టరు పి.పుల్లారెడ్డి, ఎస్.వి. సుబ్బారెడ్డి లెన్నారు. ఈ చర్చల సందర్భంగా సర్దా కలక్టరు శ్రీ ఎస్. ఎ. ఖాదర్ అక్కడనున్నారు.

రాజమండ్రి కాస్మొపాలిటన్ క్లబ్బు

రాజమండ్రి, ఆగస్టు 2 : స్థానిక కాస్మొపాలిటన్ క్లబ్ బహిరంగ వాచకశాలను రాష్ట్ర సంస్కృతి కార్యకలాపాలమంత్రి శ్రీ మేకా రంగయ్యప్పారావు ప్రారంభించారు. క్లబ్బు అధ్యక్షులు వాడేవుబాపిరాజు— మున్సులు కోర్టు వరండాలో 30 కిళ్లక్రితం ఏర్పడిన తమ క్లబ్బుయొక్క అభివృద్ధి— ప్రస్తుత పనితులూ— ఆటల కార్యకలాపాలా జరిగిం చిన ఆటలపోటీలూ— సభ్యులలో సాహిత్య— సంగీత నటనలలోగల ప్రతిభవివరించి, ఈ చిన్ని బహిరంగ ప్రదర్శన క్షేత్రమును ప్రారంభించ మంత్రి నర్థించారు.

శ్రీ రంగయ్యప్పారావు ప్రారంభోత్సవం జరుపుతూ రాజమండ్రిలో రు 2 లక్షల ఖర్చుతో మంచి నాటకప్రదర్శనశాల నిర్మించటానికి పూనుకోమని సలహాయిచ్చారు. అందుకు తమ సహాయముంటుందన్నారు.

తర్వాత క్లబ్బు సభ్యులు స్వర్గీయ బళ్లారి తాడిపత్రి రామచార్య విరచిత సరిజదవి సంగతులు' నాటిక ప్రదర్శించారు. బిడ్డి పోటీలో గెలుపొందిన శ్రీ కొవ్విడి లింగరాజు, శ్రీ దేవరపల్లి సుబ్బారావు, శ్రీ మద్దూరి హనుమంతరావుగార్లకు శ్రీ రంగయ్యప్పారావు బహుమతీ ప్రధానం చేశారు. (స్వ.వి.)

వివేక ప్రచారపరిషత్తు పుస్తకాల బ్యాంకు

రాజమండ్రి, ఆగస్టు 2 : వివేక ప్రచార పరిషత్తువారి 'బుక్కుబ్యాంకు'కు శ్రీ విక్రమ పాలులో చిత్రపర్యకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావు ప్రారంభోత్సవం జరిపారు. పురపాలక సంఘ సభ్యులు శ్రీ వి.ఎల్.ఎన్.వెంకట్రామయ్య ఈ సందర్భంలో సభాధ్యక్షత వహించారు. పరిషదధ్యక్షులు శ్రీ ఎనుముల వెంకన్నదొర (అడ్వొకేటు) స్వాగతమిస్తూ పేద విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయుట పరిషదాశయము సదుద్దేశ్యముతో సంఘ సేవాభిలాషతో ఈ కార్యక్రమం ప్రారంభించామన్నారు. 86 మంది దాతలు— మమారు వేయి రూపాయల విలువగల 500 పుస్తకాలు పుస్తకాలు ఉచితంగా ఇచ్చారని తెల్పారు. పరిషత్తు ఉపాధ్యక్షులు డాక్టర్ పిలకమర్రి కృష్ణమూర్తి తమ పరిషత్తు 3 సం..ల కృషి వివరించారు. శ్రీ బచ్చు కమలాకరరావు (సహాయ కార్యదర్శి) దాతల పేర్లు చదివారు. శ్రీ ఆదుర్తి సుబ్బారావు సంఘానికి 100లకు మించిన విలువగల పుస్తకాల విరాళము నందజేయగలమని వాగ్దానంచేశారు. కార్యదర్శి శ్రీ పూర్ణచంద్రరావు వందనసమర్పణచేశారు. (స్వ. వి.)

నైహూ చిత్రపట ప్రదర్శన

రాజమండ్రి, ఆగస్టు 9 : ప్రభుత్వ సమాచారశాఖ వారిచే, స్వర్గీయ జవహర్లాల్ నైహూ ఆంధ్రప్రదేశ్ పర్యటన పోటోల ప్రదర్శన, ఇక్కడ ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు భవనం మేడపై పోలులో— ఏర్పాటుచేయబడింది.

సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి ఈ ప్రదర్శనకు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు. ఈ ప్రదర్శన 3 రోజులు జరుగుతుంది. జిల్లా ప్రజా సంబంధాల ఉద్యోగి శ్రీ విజయవర్మ పర్యవేక్షణలో ఈ ప్రదర్శన జరగుతోంది. (స్వ.వి.)

రాజమండ్రి కార్మికుల ఆందోళన

రాజమండ్రి, ఆగస్టు 9 : స్థానిక కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పిట్టూరి ప్రభాకరచౌదరి వాయిదాలు 2 నేల మంది కార్మికులు అహోరాత్రాల ధరలు చాలా విపరీతంగా పెరిగినందునకు ఆందోళనను వెల్లడిస్తూ పూరేగింపు జరిపారు. ధరలు తగ్గాలనీ, బియ్యం సర్వదా నిర్ణీత ధరలకు అందుబాటులో ఉండాలనీ నినాదాలుచేశారు. (స్వ.వి.)

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.Sri Ramulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.

పాటిపూడి ప్రాజెక్టు

ముఖ్యమంత్రి సందర్శన

విజయనగరం, ఆగస్టు 8: విశాఖపట్నంలో నెరగనున్న పారిశ్రామిక ఆవసరాలు కోసం నిర్మింప బడుతున్న "పాటిపూడి రిజర్వాయరు ప్రాజెక్టు ప్రాంతాన్ని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ఇటీవల సందర్శించారు. రు. 5 కోట్లు ఖర్చుతోగల ఈ పథకానికి ఎగువపట్టం న్యూనసిపాలిటీ ఆర్థిక సహాయం చేస్తోంది. ముఖ్య మంత్రి ప్రాజెక్టు ప్రాంతానికి రాగాన మూపరిటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి. సత్యనారాయణ ముఖ్య మంత్రికి స్వాగతం చెప్పి ప్రాజెక్టుకి సంబంధించిన అన్ని వివరాలూ తెలియ చేశారు. "ఇళ్ళ పట్టులో స్థానంలున్న ఉక్కు ఫ్యాక్టరీకి కావలసిన నీరు అంతా ఈ ప్రాజెక్టు ద్వారా సరఫరా అవుతుందా?" అని ముఖ్య మంత్రి అడిగిన ప్రశ్నకి సమాధానంగా "ఉక్కు ఫ్యాక్టరీ ఆవసరాలలో కొంత భాగం మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా తీరుతుంది." అని సూపరింటెండింగ్ ఇంజనీర్ అన్నారు. "విశాఖపట్నంలో నెల్కొనున్న ఉక్కు ఫ్యాక్టరీ రోజుకి 60 మిలియన్లు (6 కోట్లు) గా లక్ష నీరు కావలసి వస్తుందని అంచనా వేయబడ్డది" అని కూడా ఇంజనీరే తెలియజేశారు. తరువాత ప్రాజెక్టు ప్రాంతం అంతా జీపులో వెళ్లి ముఖ్య మంత్రి పరిశీలించారు.

ముఖ్య మంత్రి వెంట జిల్లా కలక్టర్ శ్రీ విద్యాసాగర్, పోలీస్ డి.ఐ.జి. శ్రీ నారాయణ స్వామి, పార్లమెంటు సభ్యుడు శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి, జిల్లా పరిషత్ అధ్యక్షులు రాజాసాగి, సీతారామరాజు, శాసన సభ్యుడు శ్రీ భాట్టం, శ్రీరామమూర్తి, ఇతర అధికార అనధికార ప్రముఖులు కూడా ఉన్నారు. (స్వ.వి.)

విజయనగరంలో సంగీత కళాశాల

శ్రీ గోపాలరెడ్డి ప్రశంస

విజయనగరం, ఆగస్టు 6: కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖ మాజీమంత్రి ఆంధ్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులూ అయిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న విజయనగరం విచ్చేశారు. మహారాజా కళాశాలలో జరిగిన సలువురు రచయితల సమావేశంలో ప్రసంగించారు. ప్రభుత్వ సంగీత కళాశాల దర్శించినప్పుడు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ద్వారం భావనారాయణరావు రెడ్డి గారికి స్వాగతం చెప్పి కళాశాలలోని వివిధ తరగతులను చూపించారు. ఆంధ్ర దేశంలో ఈ సంగీత కళాశాలకి ఒక విశిష్ట స్థానం ఉందని శ్రీ రెడ్డి ప్రశంసించారు. తరువాత మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాలకి వెళ్లారు. అక్కడ విజయనగరం రచయితల సంఘంవారు శ్రీ గోపాలరెడ్డికి ఒక వినతి పత్రం సమర్పించారు.

శ్రీ గోపాలరెడ్డ అధ్యక్షతను "శ్రీ కీ.శే. పసుమర్తి వీరభద్రస్వామి స్మారక నిధి" సంఘ సమావేశం జరిగింది. రెండు లక్షల రూపాయలు వసూలు చేసి శ్రీ వీరభద్రస్వామిగారి స్మారకార్థం ఒకపారమందిరం నిర్మించడానికి తీర్మానించారు. శ్రీయుతులు పసుమర్తి సుబ్బారావు వారాయణం, విశ్వనాథం, వెదురుముడి వెంకటరావు, చల్లపల్లి బ్రహ్మజీ, అంట్యాకుల గోపాలం మొదలగు వారు ప్రసంగించారు. శ్రీ వీరభద్ర స్వామిగారి జీవిత చరిత్రతో ఒక స్మారక సంచికను కూడా ప్రచురించడానికి తీర్మానించారు. (స్వ.వి.)

అంతర పార్లమెంటరీ సమావేశం

భారతీయబృందం సభ్యులు

విజయవాడ, ఆగస్టు 10: వచ్చేనెలలో, కోపన్‌హాగన్‌లో జరుగనున్న అంతర పార్లమెంటరీ సమావేశంలో పాల్గొనే భారత బృందంలో సభ్యులుగా లోక్‌సభలో స్వతంత్ర పార్టీనాయకుడు శ్రీ యస్. జి. రంగాను నియమించారు. ప్రతిపక్షాల ప్రతినిధిగా శ్రీ రంగాను ఎన్నికచేశారు. శ్రీ రంగా మనదేశమునుంచి ఈనెల మూడవవారములో బయలుదేరుతారు.

ఈ సమావేశ ప్రతినిధులుగా (శ్రీ మొసలి కంటి తిరుమలరావు (లోక్‌సభ) శ్రీమతి సీతా యువ్‌వీర్ (రాజ్యసభ) కూడా పాల్గొంటారు. ఈ సభకు ముగ్గురు భారత ప్రతినిధులూ ఆంధ్రులేగావడము విశేషం.

ప॥ గో॥ జిల్లా గ్రామోద్యోగుల సభ

తణుకు, ఆగస్టు 10 : పశ్చిమ గోదావరి జిల్లా గ్రామోద్యోగీయ సంఘం అత్యవసర మహాజన సభ ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం 2 గం.లకు ఇక్కడ సంఘ భవనంలో శ్రీ టి.రామారావు అధ్యక్షతన జరుగుతుంది.

నూలు, రంగులు రసాయనాల ధరలు

విపరీతంగా పెరుగుదల: చేనేతవారి ఆందోళన

అనుబాపురం, ఆగస్టు 7 : తూర్పు గోదావరిజిల్లాలోని చేనేత సహకార సంఘాల ప్రతినిధులు 120 మంది గత శుక్రవారం ఇక్కడ సమావేశమై, నూలు, రంగులు, రసాయనాల ధరలు విపరీతంగా పెరిగినందుకు తమ ఆందోళనను వెల్లడించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డిప్యూటి రిజిస్ట్రార్ (అమలాపురం) శ్రీ డి. జె.సుభాకరరావు— జిల్లాలో చేనేత సహకార సంఘాల అభివృద్ధికై రిజర్వుబ్యాంకు ప్రతిపాదించిన 'ప్రయోగాత్మక పథకం' అమలులో సాధించిన అభివృద్ధిని సమీక్షించారు.

రంగులు, రసాయనాలను తన 'డిపో'ద్వారా సరఫరాచేయవలసిందిగా విజయవాడలోని రాష్ట్ర చేనేత సహకార సంఘాన్ని ఈ సమావేశం కోరింది. చేనేత సహకార సంఘాలకు చౌకధర దుకాణాలను మంజూరుచేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వానికి ఈ సమావేశంవారు విజ్ఞప్తిచేశారు.

చేనేత వస్త్రాలను తయారుచేయడంలో 'ప్రామాణ్యత' చెడకుండా చూడవలసినందుగా సమావేశానికి హాజరైన ప్రతినిధులను ఉద్బోధిస్తూ సర్వశ్రీ బి.హెచ్.ఆర్.శేషగిరి రావు, ఎం.రంగారావు, పి.సత్యనారాయణరాజు, పి.తాతారావుగార్లు ఉపన్యసించారు. (స్వ. వి.)

రైతులనుండి ధాన్యసేకరణ

తూ॥ గో॥ జిల్లా కాంగ్రెసు విజ్ఞప్తి

కాకినాడ, ఆగస్టు 7 : శ్రీ రాజా వి.వి. కృష్ణరాజు (ఎం.ఎల్.సి) అధ్యక్షత క్రింద నిన్నటి రోజన జరిగిన తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు వర్కింగు కమిటీ మీటింగులో ధాన్య సేకరణ గురించి ఈ దిగువ తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

'ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవారు ప్రవరించిన ధాన్యసేకరణ విధానములో రాష్ట్రమందలి రైతులు యావత్మందీ ప్రకటన తేదీ లగాయితు వారము రోజులలో తమవద్దయున్న ధాన్యం నిల్వలు విధిగా ప్రభుత్వాధికారులకు తెలియజేయవలసినదిగా ప్రకటించియున్నారు. అట్లు గానిచో దేశ రక్షణ నిబంధనల ప్రకారం శిక్షార్హులని కూడా ప్రకటించియున్నారు. గ్రామాలలో రైతులు మాటికి 90 మంది నిరక్షరకుక్షులు లగుటచే ప్రభుత్వ నిబంధనలు వారికి తెలియుట కష్టము. గావ ప్రతి గ్రామములోను విరివిగా ప్రచారంచేసి, టాంటాంద్వారా వారికి తెలియజేసి రైతులందరూ సదరు ప్రభుత్వ ఉత్తరువులు అర్థము చేసుకోవేటట్లు చూడవలసిందిగా ప్రభుత్వమువారిని కోరుతూ తీర్మానించబడ్డదై నది.

రైతులు తమ వ్యవసాయ ఖర్చులకు, కూలీలకు, పాలి కాపులకు, ఇతరత ఖర్చులకు ధాన్య రూపేణ జీతములు ఇచ్చుచున్నారు. ఈ విషయాలను దృష్టిలో వుంచుకుని రైతుల వ్యావసాయ అవసరముల నిమిత్తము కూడా మినహాయించి రైతులవద్ద ధాన్య సేకరణ జరుపవలసిందిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించడమైనది.

వర్షాధారాలు మాత్రమే ఆధారముగాగల నెరక, కరువు ప్రాంతముల రైతులకు ఈ విధానమును అమలుజరుపుట మినహాయించవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుతూ తీర్మానించడమైనది." (స్వ.వి.)

గుంటూరులో భవనం

గుంటూరు, ఆగస్టు 4 : గుంటూరు అరండలుపేటలో పోస్టాఫీసు ఒక అద్దె ఇంటిలో ఏర్పాటుచేయబడి అక్కడ కొన్ని సంవత్సరాలనుంచి ఉంటూవుంది. ఇచ్చట ఇటీవల కురిసిన వానల మూలంగా గది బయటివైపు అంచు పడిపోయింది. పోస్టు జవానులు ఉత్తరాలు సార్టుచేసుకునే గది అది. ప్రతినిత్యము ఎంతో అదుర్దాగా ఉత్తరాలకోసం రెండు టపాలు వేదుకు చూస్తూ ఎంతోమంది ప్రజలు ఆఫీసు జవానులు వస్తూ పోతూంటారు. అదృష్టం కొద్ది ఆ పడిపోయిన సమయంలో అక్కడెవ్వరూ లేరు.

పోస్టాఫీసు ఉద్యోగులు, సిబ్బంది, పోస్టు మాస్టరు జనరల్‌గారికి ఇటీవల వారిక్కడకు విచ్చేసినప్పుడు వారి దృష్టికి తెచ్చినట్టు తెలుస్తున్నది. గుంటూరు తాలూకా ఆఫీసు కాంపౌండులో స్వంత భవన నిర్మాణానికి స్థలం కోసం పోస్టల్ శాఖవారు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. (స్వ.వి.)

ప్రతి మున్సిపాలిటీ మురికి కాలువలైనా నిర్మించాలి

పరిశుభ్రమైన నీటిని సరఫరా చేసేందుకు ప్రయత్నించాలని ముఖ్య మంత్రి హితవు

కర్నూలు, ఆగస్టు 10 : ప్రతి మున్సిపాలిటీ మురికి కాలువలైనా నిర్మించి, ఫినాయిల్ బ్లీచింగ్ పౌడరు లాంటి మందులు చేసి లంచు వ్యాధులు రాకుండా చూడాలి. అని ముఖ్య మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి మొన్న ఇక్కడ జరిగిన పౌరసన్మాన సభలో చెప్పారు.

తను కిచ్చిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు :

"రాష్ట్రంలో నీటిపారుదల అభివృద్ధికి నాకు రు 45 కోట్లు చతుర్థ పంచవర్ష ప్రణాళికలో కేటాయించాము. మంచినీటి పథకాలకు ఏటా దాదాపు 5—6 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. సన్మాన పత్రంలో మంచినీటి పథకానికీ, మురుగునీటి పారుదల పథకానికీ ప్రభుత్వ సహాయము కోరబడినది. నీరూ ఇంకా రెండు సంవత్సరాలలో పోవక పట్టితే బాగుంటుంది.

ముఖ్యంగా పరిశుభ్రమైన మంచి నీరుకు ప్రయత్నించినప్పుడే కలరా లాంటి అంటు వ్యాధులు రావు. మున్సిపల్ అధికారులు తమ బాధ్యతలను గుర్తించి పట్టణంలో 75 వంతులు తిరిగి ఎక్కడెక్కడ ఏమి అవసరమో కనుక్కోవాలి.

కర్నూలు పట్టణంలో అదనంగా చాక డిపోలను పెట్టాలని ఉన్నది."

ఎం. బి. బి. ఎస్. ప్రవేశపరీక్ష

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు : "ఈ సంవత్సరం ఎం. బి. బి. ఎస్. బి. ఇ. కోర్సులలో చేరాలంటే పి. యు. సి. లో ఫిజిక్సులలో 80 శాతంమార్కులు వచ్చినప్పటికీ సీటు దొరకలేదు. తెక్కల్లో 100 శాతంమార్కులు వస్తాయి. కాని ఫిజిక్సులో 80 వచ్చాయంటే యిందులో ఏదో కుంభకోణము జరిగింది. కాబట్టి విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులు, సిండికేట్, సెనేట్ సభ్యులను అడిగి వచ్చే ఏడాది నుండి పి. యు. సి. ప్యాసైన విద్యార్థులను ప్రవేశపరీక్ష ద్వారానే ఎం. బి. బి. ఎస్. లో ప్రవేశ పెట్టాలని అభిప్రాయ పడుతున్నాను."

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య ముఖ్య మంత్రికి పౌరసన్మాన పత్రమును సమర్పించారు. మున్సిపల్ కమిషనరు శ్రీ విశ్వనాథరెడ్డి వందన సమర్పణ చేశారు.

ధరల పెరుగుదల సమస్యా పరిష్కారానికి వ్యవసాయాన్ని అభివృద్ధి పరచుకోవడము ఒకానొక మార్గమని ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న నందికోట్కూరులో జరిగిన బహిరంగ సభలో నూట్లాడుతూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు : "రాష్ట్రంలో ఆహారోత్పత్తిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వమూ శాయశక్తులా శ్రద్ధ వహిస్తున్నది. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో పప్పిశెరకుండా బుణాలుగా రైతులకు రు 50 లక్షలు పంచి పెట్టాలని ప్రభుత్వం తల పెట్టింది. ఈ మొత్తము నాకు రు 1 కోటి బాపుల సబ్సిడీ పథకాల క్రింద ఖర్చు చేయడం జరుగుతుంది. మంత్రులు, కలెక్టర్లు తరచుగా గ్రామీణ ప్రాంతాలలో పర్యటిస్తూ ఉంటారు. ప్రజలకు అవసర మయ్యే బుణాలు, ఎరువుల విషయం, చూస్తారు.

శ్రీశైలం ప్రాజెక్టు వల్ల నిర్వాసులయ్యే ప్రజలకు పునరావాసం విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది." అంతకు ముందు కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, పంచాయతీ సమితి కార్యాలయ భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ, ధరల పెరుగుదలకు బాధ్యులైన వారిని శిక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోబడుతున్నారు.

ముఖ్యమంత్రి హెచ్చరిక

విజయనగరం నుండి 'ఆంధ్ర పత్రిక' విలేఖరి ఇలా వ్రాస్తున్నారు : ఇటీవల ఇక్కడ గంట్యాడ పంచాయతీ సమితి వారు జరిపిన సన్మాన సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు : "క్రిందటి సంవత్సరం మన రాష్ట్రంలో 42 లక్షల టన్నుల ధాన్యం పండించారు. ఈ ఏడు 45 లక్షల టన్నుల ధాన్యం పండించాము. క్రిందటి సంవత్సరం 6 లక్షల టన్నులు ధాన్యం ఎగుమతి చేస్తే ఈ ఏడాది 4 లక్షల టన్నులు మాత్రమే ఎగుమతి అయింది. ఈ పరిస్థితులలో ఇంత కరువు ఎలా పెరిగింది ? ఈ సంవత్సరంలోనే రాష్ట్ర జనాభా పెరిగి పోయిందా ? పుట్టిన వాళ్లంతా బియ్యం వాడడము మొదలు పెట్టారా ? కనుక ధాన్యం దాచబడిందనేది యథార్థం. పెద్ద పెద్ద భూస్వాముల వద్ద, వర్తకుల వద్ద ఈ నిల్వలు ఉన్నాయి. ఈ నిల్వలను మంచిగా బైట పెట్టని పక్షంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకో కలదు."

చేనేత వస్త్రాల ఎగుమతి

బొంబాయి, ఆగస్టు 11 : చేనేతవస్త్రాల ఎగుమతికి ప్రోత్సాహం చేకూర్చడానికి అన్ని చర్యలు తీసుకోవలసిందని, అవసరమైతే ఎగుమతుల ప్రోత్సాహపు పథకంలో మార్పులు గూడా చెయవలసిందని చేనేతవస్త్రాల ఎగుమతుల ప్రోత్సాహ సలహాసంఘం సిఫారుసు చేసింది.

చేనేత వస్త్రాలతో తయారుచేసిన "రెడీ మేడ్" దుస్తులకు కనీసపు ధరలను నిర్ణయించనని, ఈ సరుకును ఆకర్షించేందుకు తీసుకురావాలనిగూడా ఈ సలహాసంఘం సూచించింది.

బలముగా మరియు ఓపిగ్గా ఉండుటకు



సాతె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి., పూనా-2

తక్కువ వెలతో హెచ్చు నిచ్చునది యీ సిగరెట్టే



25 న.పై. 10 కు
50 న.పై. 20 కు

విప్పుము
చూడుము
రుచిచూడుము
నిశ్చయించుము

కాళ్ళకాళ్ళ తాళ్ళ నిచ్చి ఆయా సిగరెట్ల పేకెట్టును.
తత్శ్రేష్ఠ మిశ్రమ మగు నువర్జీ వర్జీనియా పొగాకు పొట్టతో.
మేలైన దీని పొగను.
హెచ్చు ఖరీదుగల సిగరెట్లతో వీటిని పోల్చి వీటి విలువను.

ACI-HTN-36-Ta

బగ్‌మార్

నల్లులు చంపును

ఇది HEXAMAR ఉత్పత్తి
హెక్సామార్‌చే

భారత్ పల్వరైసింగ్ మిల్స్ (ప్రై) లిమిటెడ్
బొంబాయి-28. హెక్సామార్ హౌస్. మద్రాసు-19. VBK



MAHLE
పిస్టనులు
ఆటోమోటివ్
ఇంజనులు

అసలైన GOETZE పిస్టన్ రింగులు



మన్నికతో తక్కువ ఖర్చు అయేటట్లు తయారుచేయబడ్డాయి

లై సెన్సుపుచ్చుకొని తయారుచేయువారు:
పోర్ సెల్లింగ్ ఏజెంట్లు:
ఎస్కార్ట్స్ లిమిటెడ్, ఢిల్లీ.

మద్రాసు, కేరళ, ఆంధ్ర మరియు మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు:
టి. వి. సుంద్రమ్ అయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై - తిరుచి - తిరునల్వేలి - పుదుక్కోట - శేలము - కోయంబత్తూరు - ట్రివేంద్రమ్
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు - బెంగళూరు - శికింద్రాబాదు.

ప్రపంచ శాంతికి కాథలిక్ చర్చికృషి: పోప్ వాగ్దానం

వాటికన్ సిటీ, ఆగస్టు 11 : ప్రపంచాన్ని వర్తమాన కాలంలో ఎదుర్కొంటున్న పెద్దసమస్యలలో నాస్తికత్వం ప్రధానమైనదని పోప్‌పాల్ తమ "ఎన్‌సైక్లికల్" లేఖలో విశదం చేశారు.

ఆధునాతన ప్రపంచంలో కేథలిక్ చర్చి భూమికను గూర్చి వివరిస్తూ, ప్రపంచశాంతి కోసం ఈ చర్చిపనిచేస్తుందని పోప్ అన్నారు.

ప్రపంచంలోవున్న రోమన్ కేథలిక్ బిషప్‌ల సందర్శిని ఉద్దేశించి పోప్ ఈ ఉత్తరం వ్రాశారు. మత స్వాతంత్ర్యాన్ని, మానవీయ సౌభ్రాతృత్వాన్ని, సత్పసభ్యతను, సమాజ శ్రేయస్సును పారస్వాతంత్ర్యాన్ని కాంక్షించి అన్నిమతాలవారు పనిచేయాలని గూడా పోప్ ఈ లేఖలో ఉద్ఘోషించారు.

ప్రపంచంలో చర్చిని, దేవుణ్ణి తిరస్కరిస్తున్న సిద్ధాంతాలలో కమ్యూనిజం ప్రధానమైనదని పోప్ అన్నారు. వీరు చర్చిని, భగవంతుణ్ణి విమర్శిస్తున్నారని నాకు చింతలేదు. కాని ఆ ప్రతిఘటనను ఆదరణలో పేదుతూ వుండటమునే మేము ఖండిస్తున్నాము.' అన్నారు.

పోప్ పాల్ ఈ లేఖలో దారిద్ర్యాన్ని గూర్చి గూడా ఉల్లేఖించారు. ప్రపంచంలోని ఆర్థికసంపత్తి అందరి శ్రేయస్సు కోసం న్యాయంగా, ధర్మంగా, దూరదృష్టిని పెట్టుకొని వినియోగించవలసిన అవసరం వున్నదని ఆయన ఉద్ఘాటించారు.